




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 277 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 13 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :277 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 13 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




- గుజరాత్ లోని ఆహ్మదాబాద్ మేఘానీ నగర్ వద్ద ఘటన
- లండన్ వెళ్తున్నఫ్లైట్ టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం
- మెడికల్ కాలేజీ మెస్, నివాసాలపై పడ్డ ఫ్లయిట్
- పరిసరాల్లో దట్టమైన పొగలు.. కొనసాగుతున్న రెస్క్యూ
- సహాయ చర్యల్లో 24 అంబులెన్సులు.. ఆస్పత్రికి బాధితులు








# కుప్పకూలిన విమానం

# 242 మంది దుర్మరణం

**230 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది.. ఇద్దరు పైలట్లు**

వివరాలు 2లో..

- విమాన ప్రమాదం హెల్ప్ లైన్ నంబర్లు
- ఎయిన్ఇండియా 1800 5691444
- అహ్మదాబాద్ పోలీస్ 07925620359

**ప్రయాణికుల వివరాలు**

- 169 మంది భారతీయులు
- 53 బ్రిటీషర్స్
- ఏడుగురు పోర్చుగీస్
- ఒకరు కెనడియన్
- పది మంది సిబ్బంది



**ఒకే ఒక్కడు... విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు... కానీ...!**

- అహ్మదాబాద్‌లో కుప్పకూలి మంటల్లో చిక్కుకున్న ఎయిర్ ఇండియా విమానం
- టేకాఫ్ అయిన కొద్దిసేపటికే జరిగిన ఘోర దుర్ఘటన
- విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, ఆచూకీ కోసం గాలింపు
- ప్రాణాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్
- ఆత్మీయుల సమాచారం కోసం ఆసుపత్రి వద్ద బంధువుల దీనస్థితి

## విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం: రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

పెన్ పవర్ డెస్క్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయక చర్యలు అందించాలని కేంద్ర మంత్రులను ప్రధాని ఆదేశించారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందాను. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

వివరాలు 2లో..



## ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమైంది

- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్న మంత్రి
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చామని వ్యాఖ్య
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్న మంత్రి
- బాబు సూపర్ సిక్స్ లో 'తల్లికి వందనం' హామీ నిలబెట్టుకున్నామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అన్న లోకేశ్
- ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత తమపై ఉందని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై మంత్రి నారా లోకేశ్ విలేకరుల సమావేశం



వివరాలు 2లో..

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు

- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం
- అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం
- ఇప్పటివరకు తన మంచితనమే చూశారని, ఇకపై ఉపేక్షించబోనని తీవ్ర హెచ్చరిక
- పొగాకు రైతులకు క్వింటాకు రూ.12 వేలు ఇస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం

వివరాలు 2లో..

## మానసికంగా చచ్చిపోయాను పేర్ని నేని కంటతడి



- తన కుటుంబాన్ని వేధిస్తున్నారన్న పేర్ని నాని
- నమ్మిన వ్యక్తే తనను మోసం చేశాడని ఆవేదన
- తన పరిస్థితి పగవాడికి కూడా రాకూడదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

వివరాలు 2లో..

## రోడ్డు పక్కన ఓ బిల్డింగ్ ను చూసి ఆశ్చర్యపోయిన రఘురామ... కూల్చివేతకు ఆదేశాలు!

- పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల్లో మూడంతస్తుల భవనం
- అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన రిటైర్డ్ ఉద్యోగిని
- సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో గుర్తించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు
- నిబంధనలకు విరుద్ధమని తేల్చిన గ్రామ కార్యదర్శి
- వెంటనే కూల్చివేయాలని అధికారులకు డిప్యూటీ స్పీకర్ ఆదేశం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండల కేంద్రంలో కేవలం 16 గజాల స్థలంలో నిర్మించిన మూడంతస్తుల భవనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ కట్టడంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే దాన్ని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఓ రిటైర్డ్ ఉద్యోగిని అయిన చంద్రావతి 16 గజాల స్థలంలో రెండు అంతస్తుల భవనం నిర్మించి, దానిపై రేకులతో మరో అంతస్తును ఏర్పాటు చేశారు. గురువారం పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్

వివరాలు 2లో..



## రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు




- సీఎం చంద్రబాబుకు మద్దతిస్తున్నారన్న రోజా వ్యాఖ్యలపై షర్మిల ఆగ్రహం
- రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండించిన పీసీసీ చీఫ్
- తనకు, విజయమ్మకు వైకాపా అక్రమ సంబంధాలు అంటగట్టిందని ఆవేదన
- రక్త సంబంధమే తనపై విష ప్రచారం చేసిందని వ్యాఖ్య
- విజయమ్మను పార్టీ నుంచి పంపినప్పుడే వైసీపీ పతనం మొదలైందని విమర్శ
- రాష్ట్ర సమస్యలపై పోరాటాలకే తన మద్దతు ఉంటుందని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబుకు తాను మద్దతు పలుకుతున్నా నంటూ వైసీపీ నేత రోజా చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, రోజాపై నిప్పులు చెరిగారు. రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై, తన తల్లి విజయమ్మపై గతంలో చేసిన

వివరాలు 2లో..

## విమాన ప్రమాదం.. భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!





- అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద బాధితులకు టాటా గ్రూప్ అండ
- మృతి చెందిన ప్రతి ఒక్కరి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటన
- క్షతగాత్రుల పూర్తి వైద్య ఖర్చులను తామే భరిస్తామని వెల్లడి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## షర్మిలకు సొంత పార్టీలో సెగ.. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడానికి రీజన్ ఇదేనా?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లాయి.

### అధికార పార్టీని ఏమనకుండా...

వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్శలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారు.

### అంతంత మాత్రంగా ఉన్న...

ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.

### షర్మిలకు వ్యతిరేకంగా...

ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# కుప్పకూలిన విమానం 242 మంది దుర్మరణం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కుప్పకూలింది. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 విమానం... బోయింగ్ 787 రకానికి చెందినది. ఇది అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రన్‌వే 23 మీదుగా మధ్యాహ్నం 1:39 గంటలకు లండన్ గ్యాట్‌విక్ విమానాశ్రయానికి బయలుదేరింది. విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది, 230 మంది ప్రయాణికులు సహా మొత్తం 242 మంది ఉన్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి కొద్ది నిమిషాల ముందు విమానం నుండి 'మేడే కాల్' జారీ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ప్రాణాపాయకరమైన అత్యవసర పరిస్థితిని సూచించడానికి అంతర్జాతీయంగా రేడియో కమ్యూనికేషన్ల ద్వారా ఉపయోగించే అత్యవసర ప్రక్రియనే 'మేడే కాల్' అంటారు. అయితే, ఈ 'మేడే కాల్'కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నుండి ఎలాంటి స్పందన రాలేదని డీజీసీఏ పేర్కొనడం గమనార్హం.

**టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే దుర్ఘటన**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ171, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1:38 గంటలకు లండన్ గ్యాట్విక్‌కు టేకాఫ్ అయింది. అయితే, గాల్లోకి ఎగిరిన కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే విమానం కుప్పకూలింది. ప్రమాద వార్త తెలియగానే సహాయక బృందాలు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. విమానం కూలిపోతున్న దృశ్యాలు కొన్ని ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అవి చూపరులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఈ దుర్ఘటనపై ఎయిర్ ఇండియా ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయ పౌరులు, 53 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులు, ఒక కెనడియన్ జాతీయుడు ఉన్నారు" అని ఎయిర్ ఇండియా తెలిపింది. "గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నాం" అని పేర్కొంది.

ప్రయాణికుల బంధువులు, కుటుంబ సభ్యుల సమాచారం కోసం ప్రత్యేకంగా ఒక హాట్‌లైన్ నంబర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. "మరింత సమాచారం అందించేందుకు 1800 5691 444 అనే ప్రత్యేక ప్యాసింజర్ హాట్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేశాము," అని పూర్తిస్థాయి సేవలందించే ఈ విమానయాన సంస్థ తన ప్రకటనలో జోడించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి అన్ని విమాన సర్వీసులను తదుపరి ప్రకటన వెలువడే వరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.కాగా, ప్రమాదం జరిగిన తీరు చూస్తే, విమానంలోని వారు బతికి బయటపడే అవకాశాలు స్వల్పం అని తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు

- మొదటి పేజీ తరువాయి

కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా మంచితనం మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

"సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు.అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు.

పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ.12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు."శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు

- మొదటి పేజీ తరువాయి

దారుణమైన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ ఆవేదన చెందారు."రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు. నా రక్త సంబంధమే నా మీద విష ప్రచారం చేసింది. నేను వైఎస్సార్‌కే పుట్టలేదని దారుణంగా ప్రచారం చేశారు. విజయమ్మకు నేను అక్రమ సంతానం అని కూడా ప్రచారం చేశారు. మీరు చేసిన ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యల వల్ల నేను ఎంతగా మానసిక క్షోభ అనుభవించి ఉంటానో ఆలోచించండి" అంటూ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో తన సోదరుడు కష్టాల్లో ఉన్నారని తెలియగానే, రక్త సంబంధానికి విలువ ఇచ్చి 3,200 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశానని షర్మిల గుర్తుచేశారు. "మీరు మనుషులు కాదు. రక్త సంబంధం గురించి మాట్లాడటానికి మీకు సిగ్గుండాలి. విజయమ్మను పార్టీ నుంచి

బయటకు పంపిన రోజే మీ పతనానికి పునాది పడింది. ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకోవాలని కోరుతున్నాను" అని వైసీపీ నేతలను ఉద్దేశించి షర్మిల ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర సమస్యలపై జరిగే ప్రజా పోరాటాలకు మాత్రమే తన మద్దతు ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల పక్షాన నిలబడతానని ఆమె పునరుద్ఘాటించారు. షర్మిల వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమైంది

సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం.

**గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం**

గడచిన పదేళ్లలో రానిపెట్టుబడులు ఈ ఏడాది కాలంలో తీసుకురావడం జరిగింది. రూ. 9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బాబు సూపర్ సిక్స్ లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేయడం జరుగుతుంది. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవడం జరిగింది.

**సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి**

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టడం జరిగింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి. మాకు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# రోడ్డు పక్కన ఓ బిల్డింగ్ ను చూసి ఆశ్చర్యపోయిన రఘురామ... కూల్చివేతకు ఆదేశాలు!

- మొదటి పేజీ తరువాయి

రఘురామకృష్ణరాజు దృష్టికి ఈ వింత నిర్మాణం వచ్చింది. ఇంత చిన్న స్థలంలో మూడంతస్తుల భవనం ఉండటంతో ఆయన ఆశ్చర్యపోయి, అధికారులను ఆరా తీశారు.ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని గ్రామ కార్యదర్శి గోపి డిప్యూటీ స్పీకర్‌కు వివరించారు. చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణం చేపట్టారని తెలిపారు. దీంతో రఘురామకృష్ణరాజు అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఇంత పెద్ద నిర్మాణం జరుగుతుంటే ఏం చేస్తున్నారని

ప్రశ్నిస్తూ మండిపడ్డారు. ఈ అక్రమ కట్టడాన్ని తక్షణమే కూల్చివేయాలని ఆయన అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. డిప్యూటీ స్పీకర్ ఆదేశాలతో అధికారులు తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

## విమాన ప్రమాదం.. భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఎయిరిండియా యాజమాన్య సంస్థ టాటా గ్రూప్ అండగా నిలిచింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన టాటా గ్రూప్, మృతుల కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ప్రతి కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా, ఈ ప్రమాదంలో గాయపడిన వారి వైద్య ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని స్పష్టం చేసింది.ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ బాధను మాటల్లో చెప్పలేకపోతున్నాం. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని ఆయన అన్నారు.

"ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరపున రూ.1 కోటి అందజేస్తాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. అంతేకాకుండా, బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ తన ప్రకటనలో వివరించారు.

## విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం: రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

- మొదటి పేజీ తరువాయి

"అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" - ప్రధాని నరేంద్ర మోదీ "విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల అవేదన వర్ణనాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" - కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

**హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్**

లండన్ గాట్విక్‌కు బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

**రంగంలోకి 'ఏఏఐబీ'**

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## మానసికంగా చచ్చిపోయాను

- మొదటి పేజీ తరువాయి

వెలువడిన నాటి నుంచి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వరకు వైసీపీ కేడర్‌పై దాడులు చేయించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మాయమాటలతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని పేర్ని నాని విమర్శించారు. జూన్ 4వ తేదీన గెలిచి 12వ తేదీ దాకా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకపోవడానికి కారణం.. ఆ మధ్య రోజుల్లో వైసీపీ కార్యకర్తలపై దాడులు చేయడానికే అని ఆయన అన్నారు. టీడీపీ శ్రేణులు ఇష్టానుసారం రెచ్చిపోయాయని, జగన్ జెండా మోసిన ప్రతి కార్యకర్త ఇంట్లోకి జువ్వలు, టపాసులు కాల్చి ఇంట్లో వేసి పైశాచిక ఆనందం పొందారని, భౌతిక దాడులకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సొంత టోల్ గేట్ పెట్టి డబ్బులు వసూలు చేశారంటూ కాకాణి గోవర్ధన్‌పై, బందరులో ఎవరో తలలు పగలుకొట్టారని కొడాలి నానిపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. తన మీద, తన భార్య మీద కూడా రేషన్ బియ్యం కేసు పెట్టారని నాని వాపోయారు.రేషన్ బియ్యం కేసుకు సంబంధించి పేర్ని నాని వివరణ ఇస్తూ, "నేను, నా అత్త మామలు కలిసి అద్దెకు ఇవ్వడానికి ఆ గోదాములు కట్టాం. నేను నమ్మిన వ్యక్తిని అక్కడ పెడితే... ప్రభుత్వ ఉద్యోగులు, అతను కలిసి తప్పు చేశారు. గోదాములు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బస్తాలు తరలింపులో తేడా వస్తుందని ఆ వ్యక్తి చెప్పాడు. తేడా వచ్చిన ఆ సొమ్ము కడతామని చెప్పాం. దీంతో జాయింట్ కలెక్టర్ లెటర్ రాసుకున్నారు. లెటర్ పైకి వెళ్లిన తర్వాతే అసలు కథ మొదలైంది" అని తెలిపారు. గోదాములో బియ్యం కొరత ఉంటుందని, ఫైన్ కట్టాలని జాయింట్ కలెక్టర్ చెప్పారని, రూ. కోటి 80లక్షలు కట్టాలని చెబితే, కోటి రూపాయలు అదే రోజు కట్టామని, మిగిలింది రెండు రోజుల్లో కడతామని చెప్పినా, అనూహ్యంగా అదే రోజు క్రిమినల్ కేసు పెట్టారని ఆయన వివరించారు. ఆంధ్రజ్యోతిలో వార్త వచ్చిందనే కారణంగానే కేసు పెట్టారని ఆరోపించారు. "22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పట్టుకున్నామని 'సీజ్ ద గోడౌన్' అన్నారు. కోర్టుకు వెళితే ఫైన్ కట్టించుకుని వదిలేయమని చెప్పింది" అని గుర్తు చేసుకున్నారు.



## నేడు పుల్లేటికుర్రు గ్రామ దేవత బూరుగులమ్మ తల్లి తీర్థం

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 12

మండలంలోని పుల్లేటికుర్రులో వేంచేస్తున్న గ్రామదేవత బూరుగులమ్మ తల్లి తీర్థం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలో గత 15 రోజులుగా వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో అమ్మవారి సేవలను నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి గ్రామంలో జాతర, శుక్రవారం తీర్థం నిర్వహించనున్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# ఏడాది సుపరిపాలనతో.. ప్రజల్లో నమ్మకం, భరోసా

### కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి

### వందలాది కార్యకర్తలతో భారీ ర్యాలీ

కాకినాడ.పెన్ పవర్ జూన్ 12 :

సంక్షేమం,అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, కూటమి పాలనే ప్రజల పాలనగా, రాష్ట్రఅభివృద్ధి ధ్యేయంగా చంద్రబాబు పనిచేస్తున్నారని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి తెలిపారు.వలసపాకల లోని తమ నివాసం నుండి వందలాది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీగా పాదయాత్రగా బయలుదేరి సర్పవరం కూడలి లోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేకు కటింగ్ నిర్వహించి కేకు,స్వీట్లు, చీరల పంపిణీ చేపట్టి మందుగుండు సామాగ్రి కాల్చుతూ అట్టహాసంగా ఏడాది పాలన పై ఆనందోత్సాహ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మళ్లీ గాడిలో పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తదుపరి సూపర్ సిక్స్ హామీ 4 వేలకు పెన్షన్ పెంపుతో ప్రారంభించి పంచాయతీ రాజ్ వ్యవస్థకు పూర్వవైభవం వరకూ మొత్తం 142 హామీలు నెరవేర్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీల్లో కీలకంగా పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, దీపం 2 పథకంతో ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, చెత్త,నాలా పన్నుల రద్దు, రేషన్ షాపుల్లో రేషన్, ఉచిత ఇసుక, కర్నూల్లో హైకోర్టు బెంచ్, ఒకటో తేదీనే





ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్ల చెల్లింపు, టీచర్ల 117 జీవో రద్దు, క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్, చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, విశాఖ రైల్వే జోన్ పనుల ప్రారంభం అలాగే నేటినుండి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రభుత్వం సిద్ధం కావడం, అలాగే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కీలకమైన హామీల్ని ఏడాది పాలనలో నిలబెట్టుకుందన్నారు. అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే 'పేదల సేవలో', 'పెన్షన్లు, 'అన్న క్యాంటిన్లు', దీపం-2, 'తల్లికి వందనం', 'మత్స్యకార సేవలో'...లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తీసుకువచ్చిందని మెగా డిఎస్సీతో టీచర్ ఉద్యోగాలు... పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేసిందని 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నారని ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందని రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టిందని రైల్వే జోన్ సాధించి స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించిందన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించిందని తెలిపారు. తొలుత రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాలయం, స్వామి నగర్,ఇంద్రపాలెం, చీడీగ, కొవ్వాడ, తూరంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సంబరాల్లో పాల్గొని పాదయాత్ర చేపట్టి,కేకు కటింగ్, దుస్తుల పంపిణీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు పిలుపు

గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,జూన్ 12:

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడులుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చిన వాటిని రద్దు చేయాలని, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవీ,నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం రంపచోడవరం సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 8 గంటల పనిని, 12 గంటలకు పెంచడం,రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం 8 గంటల పనినీ10 గంటలకి పెంచుతూ క్యాబినెట్లో తీర్మానించడం దుర్మార్గమన్నారు. కనీస వేతనాల చట్టం,పిఎఫ్, ఈఎస్ఐ,గ్రాడ్యుటి,లాంటి హక్కులు




కార్మికులు కోల్పోతారన్నారు.స్కీం వర్కర్లకు, అంగన్వాడి, యానిమేటర్స్,ఆశ, మధ్యాహ్న భోజనం,స్కూల్ శానిటేషన్ కార్మికులకు గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. విమర్శించారు.జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వెంకట్ మాట్లాడుతూ, అంగన్వాడి,ఆశ,వివోఏ,మాధ్యాహ్న భోజనం, వీఆర్ఏ లకు,కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.యాపులు పేరుతో అధికారుల వేధిస్తున్నారు అన్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మినీ వర్కర్స్ ని, మెయిన్ వర్కర్స్ గా,మారుస్తూ జీవో ఇవ్వాలన్నారు. యానిమేటర్స్ కి,మూడు సంవత్సరాల, కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలన్నారు. మహిళలకు, పట్టపగలే రక్షణ లేకుంటే, రాత్రి డ్యూటీ లు చేయాలని నిర్ణయించడం అన్యాయం అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు బి.కిరణ్ మాట్లాడుతూ కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నిర్మల, శాంతిరాజు, పోడియం, లక్ష్మణ్. కే.రామలక్ష్మి, కే.రాణి,రాజేశ్వరి. హరినాథ్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



### మన్యం కవి చలివేంద్రం

# 90 రోజులు పూర్తి

### సహకరించిన అందరికి ధన్యవాదములు

### మన్యం కవి నూనె రమేష్






**చింతూరు, పెన్ పవర్, జూన్ 12:**
ఐ టి డి ఎ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించి నిర్విఘ్నంగా 90 రోజులు నిర్వహించినట్లు మన్యం కవి నూనె రమేష్ తెలియజేసారు. కవి మాట్లాడుతూ నేను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అధ్యాపకునిగా చిన్న వేతనం తో పని చేస్తున్నప్పటికి నావంతు సమాజానికి ఎంతో కొంత సేవ చెయ్యాలి, విద్యార్థులలో సామాజిక స్పృహ పెంపొందించాలి అనే ఉద్దేశ్యం తో చలివేంద్రం ఏర్పాటు చేసా అన్నారు. ఈ చలివేంద్రం ఏర్పాటులో నా మిత్రుల సహకారం ప్రోత్సాహం మరువలేనిది. ఈ చలివేంద్రం ద్వారా ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ వంటి విషయాలను ప్రచారం చేసాము, చలివేంద్రంను ప్రారంభించిన ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు. నిర్వహణలో సహకరించిన నా స్నేహితురాలు పాధి లత, డి సుబ్బారెడ్డి, జర్నలిస్ట్ వార్త జానీ, మన వార్త ఇబ్రహీం, చలివేంద్రం ఏర్పాటు చెయ్యడానికి నన్ను ప్రోత్సహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం, వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, సీనియర్ అధ్యాపకులు జి వెంకటరావు, కె శైలజ, జి హారతి, వై పద్మ, కె శకుంతల, యస్ అప్పనమ్మ, జి సాయికుమార్, బి శ్రీనివాసరావు, మూర్తి, సినయ్య, నాయుడు తదితరులకు ధన్యవాదములు తెలియజేస్తున్నా అన్నారు. నేను మునుముందు చేయబోయే పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలన, జ్యుట్ బ్యాగుల పంపిణి వంటి సామాజికహిత, పర్యావరణ హిత కార్యక్రమాలను ఆదరించాలని కోరారు.

## కష్టపడి పని చేస్తే ప్రజల్లో గుర్తింపు



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 12**
ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో కష్టపడి పని చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని అంబాజీపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి ఐ. రమేష్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ లో ఆరు సంవత్సరాల పాటు జూనియర్ మార్కెట్ సూపర్వైజర్ గా పని చేసిన ఎం వి ఎస్ కే. మల్లికార్జున రావు సాధారణ బదిలీల లో భాగంగా నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై వెళ్లారు .ఈ సందర్భంగా గురువారం స్థానిక మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో రమేష్ మాట్లాడారు. మల్లికార్జునరావు ఉద్యోగ నిబంధనలకు కట్టుబడి ఎంతో కష్టపడి పని చేశారని కితాబు ఇచ్చారు. అనంతరం ఆయన దుస్సాలువా పూలమాలలతో సత్కరించారు. స్థానిక మార్కెట్ కమిటీ సూపర్వైజర్లు బివిఎన్ కుమార్, పి పరశురాముడు, పొరుగు సేవలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:**
ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ ఎస్.అమ్మాజీ సమక్షంలో గురువారం జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పిలుస్తోంది ర్యాలీ నిర్వహించారు. సూపర్ వైజర్ అమ్మాజీ మాట్లాడుతూ 3నుండి 5సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. పిల్లలకు పిపి1, పీపీ 2 పుస్తకాలు, రంగు పెన్సిల్స్, పలకలు, బలపాలు ఉచితంగా ఇచ్చి, ఉదయం గుడ్డు, పాలు, మధ్యాహ్న భోజనం పెడతారన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కాన్వెంట్ లతో సమానంగా పిల్లలకు బోధనా పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తారు. కావున మీ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




# సుపరి పాలనకు తొలి అడుగు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం





## - ఎన్డీఏ కూటమి మండల కమిటీ నాయకులు

**వి. ఆర్.పురం పెన్.పవర్.జూన్.12**
సుపరి పాలనకు తొలిఅడుగు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మండలంలోని రేఖపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం ఎన్డీఏ కూటమి మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయ్శోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ విజయ్శోత్సవ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలో బాగంగా రహద్దారులు సౌకర్యం కల్పించడం,దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్స్,దారులకు నెలకు నాలుగువేలు పెన్షన్స్ పెంపు, దీపం- 2 పతాకం ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు,అన్నా క్యాంటీన్,లు ఏర్పాటు చేయడం,చెత్త పన్ను రద్దు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని అన్నారు.పోలీసు శాఖలో 6100 పోస్టులు,మెగా డీఎస్సీ,ఉచిత ఇసుక, మత్స్యకారులకు ఇరవైవేలు,స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్,లు అనేక రకాల హామీలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేర్చడం జరిగిందని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలో భాగంగా గురువారం తల్లికి వందనం పతాకం ద్వారా విద్యార్థి తల్లుల ఖాతాలలో 15 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని,తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జనసేన అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,బిజెపి అధ్యక్షులు ముత్యాల రాంబాబు,మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి కార్యదర్శి బురక కన్నారావు,బిజెపి కార్యదర్శి ఊయిక రత్తయ్య,జనసేన కార్యదర్శి భాగుల అంజన్ రావు,మాజీ అధ్యక్షులు గొంది చంద్రయ్య,మాజీ అధ్యక్షుడు జంగాల మల్లికార్జున రావు, వైస్ ఎంపీపీ వడ్డాణపు భాగ్యలక్ష్మి,అరటి పార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య, అరకు పార్లమెంటు ఎస్టీ సెల్ కార్యదర్శి పాయం రామారావు,ముత్యాల రమేష్, బొర్రా నరసింహారావు,మామిడి రాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి కారం సిరమయ్య,దేవస్థాన చైర్మన్-2 పెందుర్తి సుదర్శన్ రావు,బొర్రా ఆదినారాయణ, యూనిట్ ఇన్చార్జి ముత్యాల చంద్రశేఖర్,వడ్డాణపు సత్యనారాయణ, రేవు సింహాచలం, కడుపు రాజు,బింగి విష్ణుమూర్తి,మోదుగు వెంకన్న బాబు,పోడియం రాజు,కుందూరు పావని,ప్రమీల, భానుచందర్,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేటలో కూటమి విజయోత్సవ ర్యాలీ

**మండపేట. పెన్ పవర్. జూన్ 12 :**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మండపేటలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీకి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ర్యాలీ స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి ప్రారంభమై, కేపీ రోడ్డు గుండా



కలువపువ్వు సెంటర్ అక్కడి నుంచి బస్టాండ్ వరకు సాగింది. నాయకులు కార్యకర్తలు పార్టీ జెండాలను పట్టుకొని నినాదాలు చేస్తూ, ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పనిచేసే కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ రాక్షస పాలనకు తెరదించామని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, బీజేపీ నాయకుడు గొడవర్తి రామచంద్రరావు, జనసేన టౌన్ అధ్యక్షుడు నామాల చంద్రరావు, టీడీపీ మాజీ టౌన్ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, మూడు పార్టీల అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:**
కాకినాడ రోడ్ ఫీడర్ నందు చెట్లు కొమ్మలు నరుకుట మరియు మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బి వీరభద్రరావు తెలిపారు. దీంతో కాకినాడ రోడ్డు, పద్మనాభనగర్, సెట్టిబలిజ వీధి, పల్లపువీధి, సత్యవేణి పేట, మెయిన్ రోడ్ లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## లెనోరా పాఠశాలకు గుర్తింపు లేదు-ఎంఈఓ

**గోకవరం, పెన్ పవర్,జూన్ 12 :**
మండలంలోని లెనోరా ఇంగ్లీషు మీడియం పాఠశాలకు గుర్తింపు లేదని విద్యార్థులు ఈ పాఠశాలలో చేరవద్దని ఎంఈఓ బి గౌరమ్మ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని ఆమె కోరారు.

## సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమాలు




**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-12:**
మండలంలోని జిన్నూరు, పెనుమదం సచివాలయాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సిడిపిఓ ఇందిరా, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు ఈ అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టడం జరిగింది. పిల్లలకు మంచి అభ్యసనకు అంగన్వాడీ కేంద్రాలే పునాది అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ తానేటి బాబురావు, టిడిపి నాయకులు దాసరి సూర్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు కడలి ఆంజనేయులు, ఎం పి టి సి ఎం. శ్రీధర్, బూత్ కన్వీనర్లు బూస్ పాములు నాగరాజు, నూటికుర్తి శ్యాం బాబు, గెద్దాడ రాంబాబు , ఏఎన్ఎం వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పీతల రాజ్యమణి, జీ.వనజ, పి.ఎస్తేరి, అమ్మాజీ, పద్మావతి, కె. అరుణ, కె. ప్రభావతి అంగన్వాడీ సిబ్బంది, ఎంఎస్కేలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## చొక్కనపల్లిలో జనసేన పార్టీ సభ్యత్వం కిట్లు పంపిణీ

### జనసేన మండల అధ్యక్షులు ఎం.సాయికృష్ణ

### జనసేన మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.12**
మండలంలోని శ్రీరామగిరి పంచాయితీ పరిదిలోని చొక్కనపల్లి గ్రామంలో గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ జనసైనికులు ఆధ్వర్యంలో సభ్యత్వం కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు అడుగులు వేస్తుదని ఆమె



గుర్తు చేశారు. పంచాయతీరాజ్ శాఖమంత్రిగా విధులు నిర్వహిస్తున్న పవన్ కలాణ్,రాష్ట్ర ప్రజల అభివృద్ధి కార్యక్రమాల కోసం బాటలు వేస్తున్నారని,కొనియాడారు.కూటమి ప్రభుత్వం విజయం సాధించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు,హామీలు నెరవేర్చామని, తల్లికి వందనం ద్వారా విద్యార్థులకు15 వేల రూపాయలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదే,అంటూ కొనియాడారు.అనంతరం సభ్యత్వం చేయించుకున్న కార్యకర్తలకు,వీర మహిళలకు ఐ.డి.కార్డులు ఇన్సూరెన్స్ ఐ.డి,పేపర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల కార్యదర్శి బాగుల అంజన రావు,జనసేన యూత్ నాయకులు పెదపెట్ల పవన్ కళ్యాణ్,ముంజపు సాయిరాం, సహాయ కార్యదర్సులు కోట్ల రాజిరెడ్డి,ముంజపు శ్రీరామ్, నాయకులు పెట్టా రమేష్,కోట్ల ముత్యాల రెడ్డి,ముర్ల రామ కృష్ణ రెడ్డి,ముర్ల కన్నమ్మ,కదల సమర సింహ రెడ్డి, వల్ల నాగేంద్ర రెడ్డి,కోట్ల రాజమ్మ,వల్ల నరేష్ రెడ్డి,కెచ్చల లచ్చి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి :సిఐటియు

**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్ 12:**
పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల వేతన బకాయిలు, 18 నెలల పిఎఫ్ మరియు ఈఎస్ఐ సంక్షేమ బకాయిలు తక్షణం చెల్లించాలని కోరుతూ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత మరియు స్వచ్ఛత కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కార్మికులకు వేతనములు సక్రమంగా చెల్లించకుండా కాంట్రాక్టర్ బకాయి పెట్టడం అమానుషమన్నారు. ఆరోగ్య కేంద్రం సక్రమంగా నడవాలంటే తక్షణం కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలన వారు తీవ్ర ఆర్థిక మరియు మానసిక ఒత్తిడిలో ఉన్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో వారి కుటుంబాలు పోషించుటం కష్టంగా ఉందన్నారు. ఆసుపత్రిలో పనిని కొనసాగించడం దుర్లభంగా మారిందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే కార్మికులు పనులు నిలుపుదల చేస్తారని హెచ్చరించారు. సమాజ ఆరోగ్యం మరియు భద్రత లలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు, పి ఎఫ్,ఇఎస్.ఐ సంక్షేమం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సి హెచ్ సి ఆస్పత్రి సూపరింటెండెంట్ జె. విజయలక్ష్మి కి, తాసిల్దార్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ టి.రమ కు వినతి పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, ఎస్ కే బాదుషా కార్మికుల పాల్గొన్నారు.



# అసౌకర్యాల నడుమ అంబాజీపేట బస్ స్టేషన్








**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 12**

ఒకప్పుడు అంబాజీపేట బస్ స్టేషన్ కు వందలాది మంది ప్రయాణికులు వచ్చేవారు. కోనసీమ జిల్లాలో కొబ్బరి వాణిజ్యకేంద్రంగా ఉన్న అంబాజీపేటకు ఇతర ప్రాంతాల నుంచి కొబ్బరి వర్తకులతోపాటు ప్రయాణికులు నిత్యం వచ్చేవారు. దీంతో స్థానిక బస్టాండు ప్రయాణికులతో కలకలలాడేది. ఇది ఒకప్పటి పరిస్థితి. ఇప్పుడు పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్ లో సౌకర్యాలు లేక ప్రయాణికులు రావడానికి మొక్కవ చూపటం లేదు. బస్టాండ్ లోనికి రాకుండా అమలాపురం బిబొబ్బర్లంక ప్రధాన రహదారిపైనే బస్సుల కోసం వేచి చూస్తున్నారు. బస్టాండ్ ఆవరణ అంతా తుప్పలు డొంకలతో నిండిపోయింది.. అలాగే రాత్రి సమయంలో విద్యుత్తు లైట్లు లేక అంధకారం నెలకొంది. బస్టాండ్ లో ఉన్న దుకాణ సముదాయాలు ఏళ్ల తరబడి నిరుపయోగంగానే ఉన్నాయి. బస్టాండ్ లో ప్రయాణికులు వేచి ఉండేందుకు బల్లలు కూడా సక్రమంగా లేవు. మరుగుదొడ్లను పట్టించుకోకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. ముఖ్యంగా విద్యుత్ దీపాలు లేక ఆర్టీసీ బస్టాండ్ లో చీకట్లు కమ్ముకున్నాయి. అలనాడు కొబ్బరి వాణిజ్య కేంద్రంగా పేరొందడంతో దూరప్రాంతల నుండి ప్రతీరోజు కొబ్బరి బస్తాలు ఆర్టీసి బస్సులలోనే అధికశాతం వ్యాపారులు తరలించేవారు. రోడ్డు రవణా సంస్థకు అధికంగా ఆదాయం చెచ్చిన బస్టాండ్. సంబంధిత అధికారులు అంబాజీపేట బస్టాండు ను ఆధునీకరణ చేసి ప్రయాణికులకు సౌకర్యం వంతంగా వసతులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గంగలకుర్రులో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం




**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 12**

అంబాజీపేట మండలం గంగలకుర్రులో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వి ఎస్ వి మహాలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలు పున ప్రారంభించిన తొలి రోజు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపట్టినట్లు మహాలక్ష్మి వివరించారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:**

రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు అన్నారు. గురువారం జగ్గంపేట జేవియర్ సెంటర్ జాతీయ రహదారిపై డివైడర్ వద్ద హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లతో కూడిన సేఫ్టీ టైర్లు ఏర్పాటును పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు పరిశీలించారు. ఇక్కడ డివైడర్ వద్ద జనసంచారం ఎక్కువగా ఉండడంతో జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. డివైడర్ వద్ద సేఫ్టీ టైర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# జగ్గంపేటలో గిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:**

జగ్గంపేట శివారు గ్రౌండ్ లో కోరాడ సాయిరాం శ్రీనివాస్ అలియాస్ గిల్ పేరిట వారి స్నేహితులు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ను గురువారం గిల్ తల్లిదండ్రులు కోరాడ సుబ్బారావు, వీరబాబు ప్రారంభించారు. ముందుగా గిల్ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా టాస్ వేసి క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పి పోటీలు ప్రారంభించారు. అనంతరం గిల్ తండ్రి సుబ్బారావు మాట్లాడుతూ తన కుమారుడు జనవరి నెలలో మరణించాడన్నారు. తన కుమారుడు లేని లోటు తమ కుటుంబానికి తీరనది అన్నారు. తన కుమారుడి పేరిట వారి స్నేహితులు అతి తక్కువ సమయంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తన కుమారుడు ఇంత మంది స్నేహితులను పొందడం తమ అదృష్టమన్నారు. ఈ టోర్నమెంట్లో 34 టీమ్లు తలపడుతున్నాయన్నారు. టోర్నమెంట్ విజేతకు రూ.25,555, రన్నర్ కి రూ.15,555, మూడవ స్థానంలో నిలిచిన టీమ్ కు రూ.5555 నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోండ్రోతు పైడియ్య, టీవీవీ రమణ, బద్దుకొండ రమణ, పీలా మణికంఠ, గిల్ కుటుంబీకులు, స్నేహితులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవ సందర్భంగా కేక్ కటింగ్

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 12:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంపాలన పూర్తయిందని కూటమి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథకంలో ముందుకు వెళుతుంది. కాబట్టే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని, సీతానగరం మండలంలో సింగవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సింగవరం గ్రామ సర్పంచ్ సంగనచిన పోసియ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ఏడాది కాలంలో సాధించిన విజయాలను వివరించారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం పెన్షన్లను నాలుగువేలు చేసింది అన్నారు, ఉచిత గ్యాస్ అందిస్తుందన్నారు. తల్లికి వందనం ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేటి నుండి అమల్లోకి తీసుకువచ్చే ప్రణాళికను ఈపాటికి సిద్ధం చేశారన్నారు, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే ప్రభుత్వం అన్నారు . పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకువస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో



కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# నేడు విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలివే

**గోకవరం, పెన్ పవర్, జూన్ 12 :**

మండలంలోని 11 కెవి ఇండస్ట్రియల్ ఫీడర్ మరమ్మతులు కారణంగా శుక్రవారం గోకవరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ను నిలిపివేయనున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఈఈ జెపిబి నటరాజన్ ఓ ప్రకటనలో తెలిపారు.టీచర్స్ కాలనీ, మెయిన్ రోడ్డు,మురళీనగర్,దాసరివారి వీధి,పద్మప్రియ థియేటర్ రోడ్డు,శ్రీనివాసా థియేటర్ ప్రాంతం,లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వెనుక ప్రాంతాల్లో విద్యుత్ ను నిలిపివేయనున్నట్లు, వినియోగదారులు సహకరించాలని ఈఈ కోరారు.

# పాఠశాలలు ప్రారంభం

**టీ. నర్సాపురం, పెన్ పవర్, జూన్ 12:**

జడ్పీ హైస్కూల్ ను టీ. నర్సాపురం తాసిల్దార్ సాయిబాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మిడ్ డే మీల్స్ ను పరిశీలించారు.పిల్లలతో పాటు భోజనం చేశారు. గురువారం ఇచ్చే వెజిటబుల్ బిర్యానీ గుడ్డు రుచులు





చూశారు. కిచెన్ డైనింగ్ హాల్ పరిశుభ్రంగా ఉన్నాయంటూ వంట సిబ్బందిని పాఠశాల హెచ్ఎం ను మెచ్చుకున్నారు. వంటలు కూడా హెూటల్ భోజనాల కంటే బాగున్నాయన్నారు. ఎప్పుడు ఇలాగే ఉండాలని వంట సిబ్బందిని కోరారు. హెచ్ఎం లింగస్వామి మాట్లాడుతూ హై స్కూల్ తో పాటు కాలేజీ విద్యార్థులు కలిసి దాదాపుగా 144 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వంట సిబ్బంది మాట్లాడుతూ తమకు జీతాలు పెంచాలని ఉచిత గ్యాస్ బండలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం లింగస్వామి నారాయణ కుటుంబరావు చైతన్య మూర్తి తో పాటు మండల కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హరిబాబు వీఆర్వో ఫన్నీ వంట సిబ్బంది మంగమ్మ సత్యవతి గోవర్ధన భారతి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## 20వ రోజుకు చేరిన ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

## అర్ధ నగ్న ప్రదర్శనతో మోకాళ్లపై నిలబడి నిరసన

**మండపేట. పెన్ పవర్.జూన్ 12 :**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె గురువారం 20వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా పురపాలక సంఘం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం లో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన తో మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం జీతాలు పెంచి తమను ఆదుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి ఎన్నో సమస్యలతో సతమవుతున్న తమను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కప్పల అన్నవరం, పిట్టా ప్రవీణ్ కుమార్, సైనం భాస్కరరావు,మందపాటి గన్నియ్య,వెంకటేశ్వర్లు, తలాటి వెంకన్న ,వాసంశెట్టి వాసు,వాసంశెట్టి బాలరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి

## ఎమ్మెల్యే పితాని... విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి సుపరిపాలన





**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 12:**

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనకు ఏడాది పూర్తయిందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం ఉదయం పెనుగొండ మండలం వడలి నుండి రామన్నపాలెం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సుపరిపాలన తో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏడాది కాలంలో వయోవృద్ధులకు, దివ్యాంగులకు, బెడ్ రీడింగ్ రోగులకు పింఛన్లు పెంచి పంపిణీ చేశామని గుర్తు చేశారు. అన్నా క్యాంటీన్ ల ద్వారా పేదలకు పట్టేడు అన్నం పెట్టామని చెప్పారు. దీపం టు తల్లికి వందనం మత్స్యకారులకు సంక్షేమ పథకాలు, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగ భర్తీ ఇరిగేషన్ ప్రాజెక్టులు పనులు రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేశామన్నారు విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తుందని చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సూపర్ ఫైన్ బియ్యాన్ని సరఫరా చేసి పిల్లలకు అన్నం పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజునే తల్లికి వందనం పేరట రాష్ట్రవ్యాప్తంగా 42 ,69,459 తల్లుల ఖాతాలో67,27,164 విద్యార్థులకు ఒక్కొక్కరికి 15000 రూపాయల చొప్పున తల్లికి వందనం సొమ్ము తెలిపారు. విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణీ ప్రారంభించామని అన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గోదావరి నీటిని శుద్ధి చేసే పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ఇళ్ల పట్టాల విషయంలో అవినీతి రంగా రాజు, స్థానిక సర్పంచ్ 1,50,000 నుండి 50వేల వరకు ఇళ్ల పట్టాలకు డబ్బులు వసూలు చేశారని చెప్పారు. అభివృద్ధి నిరోధక శక్తులను ఉపేక్షించేది లేదని వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, సీనియర్ నాయకులు బడేటి బ్రహ్మాజీ, ఎంపీటీసీ ముకమట్ల కృష్ణ కాంత్, పెనుగొండ మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్వరరావు, కొండవీటి శ్రీనివాసరావు, దొడ్డిపట్ల నాగూర్, పెరబత్తుల వెంకటేశ్వరరావు, ఎర్రంశెట్టి నాగమల్లేశ్వరరావు, పెనుమక రమేష్,ముత్యాల జానకి రామయ్య, పెనుగొండ తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో మరియు గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా
# పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

## డాక్టర్ చప్పిడి

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 12 :**
అభివృద్ధి సంక్షేమమే జయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అలుపెరుగని రీతిలో రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారని పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఒక సంవత్సరం పూర్తిగా వస్తున్న సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డీఎస్సీ పై మొదటి సంతకం చేశారని అలాగే ల్యాండ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని ముఖ్యంగా పెన్షన్ ఒకేసారి నాలుగు వేలకు పెంచడం అలాగే రాష్ట్రంలో ఎక్కడా కూడా గోతులు లేని రోడ్లు ఉండాలని లక్ష్యంతో సుమారు 950 కోట్లు ఖర్చుపెట్టి గుంతలు పోల్చడం అలాగే గ్రామాలలో అనేక సీసీ రోడ్లు వాటరు మౌలిక సదుపాయాలు కల్పించడం



జరిగింది.అలాగే పంచాయతీలకు నిధులు కేటాయించడం నేటినుంచి తల్లికి వందనం పథకం ప్రకారం ప్రతి తల్లిదండ్రులలోను ఆనందం చూడాలని ఉద్దేశంతో వారి ఖాతాల్లో నేరుగా జమ చేయటం, ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం దీపం టు పథకం కింద ఇప్పటికీ కోటి మందికి గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయటం విశాఖ పరిసర ప్రాంతాల్లో, అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయటము ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేస్తుందని ఇవన్నీ ప్రజలకు తెలియ చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు. యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జూన్ 21వ తారీఖున జరిగే యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరూ పాల్గొని క్రమం తప్పకుండా యోగా చేయటం వలన అందరూ ఆరోగ్యంగా ఉంటారని ప్రధాని మోడీ ప్రపంచానికి యోగా దినోత్సవం యొక్క గొప్పతనం తెలియ చెప్పి భారత ఖ్యాతి ప్రపంచంలో అన్ని దేశాలకు తెలిసేలా చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థ కుంటుపడిందని చెత్త వ్యాఖ్యలు వ్రాస్తున్న సాక్షి పేపర్ విద్య వ్యవస్థలో ఎటువంటి మార్పులు మన విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకొచ్చారు వారు కళ్ళతో చూడాలని పిచ్చి వ్రాతలు రాయకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జగన్ వెంట కదిలిన పొదిలి
## జన సంద్రమై ఉప్పొంగిన పొదిలి
### విజయోత్సవ ర్యాలీని తలపించిన ర్యాలీ

**జమ్మలమడక నాగమణి**

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 12 :**
ప్రకాశం జిల్లా పొదిలి లో పొగాకు రైతులకు అండగా జగన్ చేపట్టిన ర్యాలీ జన సంద్రాన్ని తలపించిందని వైసీపీ రాష్ట్ర మహిళావిభాగం ఉపాధ్యక్షురాలు జమ్మల మడకనాగమణి అన్నారు.జనం గుండెల్లో ఉన్న నాయకున్ని ఎన్ని శక్తులు ఏకమైనా ఏమి చేయలేవని మరోసారి ఋజువయ్యిందని అన్నారు.జనం జగన్ వెంట ఉన్నారని మరోసారి ఋజువయ్యిందని తమకు మేలు చేరిన నాయకుడిని ఆంధ్రా ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారనడానికి పొదిలి లో వచ్చిన జన ప్రభంజనమే నిదర్శనం అని అన్నారు.తమ అభిమాన నాయకుడు,సంక్షోభ సమయంలో తమను సంక్షేమం ద్వారా ఆదుకున్న నాయకుడు కళ్ళముందు కనిపించేసరికి ఆనందం తో కేరింతలు కొట్టి రోడ్డు పొడవునా జగన్ ను కలవాలని కొందరు,చూడాలని కొందరు పరుగులు తీశారని అన్నారు.ఈ జనసంద్రాన్ని చూస్తుంటే విజయోత్సవర్యాలీలా అనిపించిందని ఈ జనసంద్రం 2029 లో జగన్ సీఎం కాబోతున్నారనే సంకేతాన్ని ఇవ్వడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమం ద్వారా ప్రజల్లో వచ్చిన ఆదరణ చూసి చంద్రబాబు ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టి సంక్షేమం వైపు దృష్టి మరల్చడం జరిగిందని



అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో కూడా అందరికీ లబ్ది చేకూరుతుందని నమ్మకం లేదని ఏదో ఒక గారడి చేసి లబ్ది దారుల సంఖ్యను తగ్గించడం ఖాయం అని అన్నారు.మోసం చేయడం మభ్యపెట్టడం వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు.ఇప్పటికే ఏడాదిగా సంక్షేమ పథకాలను నష్టపోయిన ప్రజలు దానిని గ్రహించారని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో "జగన్ ట్రెండ్ సెట్ చేశారు తప్ప ట్రెండ్ ఫాలో అవ్వ లేదని"దానిని అందుకోవడం ఎవ్వరి తరం కాదు అని అన్నారు.బటన్ లను నొక్కే సీఎం అంటూ జగన్ ను ఎగతాళి చేసిన చంద్రబాబు ఇప్పుడు ఏమి నొక్కి పథకాలను అమలు చేస్తాడో చూడాలని అన్నారు.పథకాల పేరుతో ప్రజల ధనాన్ని నొక్కేస్తాడేమో! అని ఎద్దేవా చేశారు.

## సానా కార్యాలయం ఆధ్వర్యంలో
# భారీ ర్యాలీ

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 12 :**
కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఒక సంవత్సరం అయిన సందర్భంగా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సర అయిన సందర్భంగా రాష్ట్రం అంతా విజయోత్సవ సభలు ర్యాలీలు నిర్వహించారు.దీనిలో భాగంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాలతో కోప్పవరం లో ఉన్న వారి కార్యాలయంలో అభిమానులు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కోసి భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సానా సతీష్ బాబు కార్యాలయం నుండి



అచ్చంపేట జంక్షన్ మీదుగా సర్పవరం జంక్షన్ రమణయ్యపేట నాగమల్లి తోట జంక్షన్ గైగోలుపాడు మీదుగా సాగింది. సర్పవరం జంక్షన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.నగరం అంతా జై చంద్రబాబు జై పవన్ కళ్యాణ్ జై నరేంద్ర మోడీ జై లోకేష్ జై సానా సతీష్ బాబు అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, కాకరపల్లి చలపతి, కర్రి వెంకట్రాజు వేటుకూరి నాగమణి బోళ్ల కృష్ణ మోహన్ తలాటం హరీష్ ఆనంద్ న్యూటన్ చింతపల్లి అర్జున్ రాందేవ్ సీతయ్య దొర, కామాడి దశరథ్ దేవు వెంకటేశ్వరరావు కాకినాడ పార్లమెంట్ జిల్లా నుంచి వచ్చిన మండల ప్రెసిడెంట్లు క్లస్టర్ ఇన్చార్జిలు నాయకులు అభిమానులు కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వారికి సానా కార్యాలయం ఇంచార్జ్ మేక లక్ష్మణమూర్తి అభినందనలు తెలియజేశారు.

## ప్రతిభను గుర్తించినట్లే
## లోపాన్ని గుర్తించండి సారూ

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జూన్ 12 :**
గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామంలోని డి.వీరబాబు, సుబ్బలక్ష్మి పెద్ద కుమార్తె విద్యార్థిని డి.హెప్సిబా 6వ ఏటా ఆడుకుంటుండగా ఎడమ కంటిలో పెన్నుగుచ్చుకుంది. మొదట జగ్గంపేటలోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లగా, కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లమని వైద్యులు తెలిపారు. కాకినాడ కిరణ్ ఆసుపత్రిలో కంటికి ఆపరేషన్ చేయ్యాలని, కాని చూపు కనిపించదని తేల్చి చెప్పారు. చిన్నతనంలోనే ఇంతటి క్షోభ ఏంటని తల్లడిల్లిన తల్లిదండ్రులు లక్షలు ఖర్చు చేసి ఆపరేషన్ చేయించారు. కొంత కాలం తర్వాత గాయమైన కన్ను గుడ్డు పూర్తిగా తొలగించాలని లేదంటే రెండవ కన్నుకు ప్రమాదం అని వైద్యులు చెప్పడంతో హైదరాబాద్ లోని ఎల్వి ప్రసాద్ ఆసుపత్రిలో వైద్యం చేయించి గుడ్డు తొలగించిన స్థానంలో గాజు కన్ను పెట్టించారు. ప్రతీ 6నెలలకు ఒకసారి విశాఖపట్నంగాని, హైదరాబాద్లోని వెళ్లి వైద్యం చేయించుకోవాలని (క్లినింగ్) బతికున్నంత కాలం ఇలా చేయించాలని డాక్టర్లు చెప్పినట్లు ఇది ఖర్చు తో కూడుకున్న వైద్యం అని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.రోజువారి కూలిపని చేసుకుని వీరబాబుకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ముగ్గురు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా నాయకులను అధికారులను సంప్రదించినా విద్యారిని హెప్సీబాకు, పించను రాలేదు. స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించగా ఇప్పటికే రెండు సార్లు స్లాట్ బుక్ చేసి వైద్యులను సంప్రదించగా మరోక కన్ను ఉంది కదా అని వైద్యులు 30శాతమే లోపం వేయడంతో పెంక్షన్ నేటికి రాలేదు. గత వైకాపా ప్రభుత్వంలో కలక్టర్ కృతికా శుక్లాను కలిసి తల్లిదండ్రులు మొర్రపెట్టుకున్నప్పటికి పింఛను రాలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అయినా అండగా నిలబడి తమ కుమార్తె హెప్సిబాకు పింఛను ఇప్పించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.అవయవ లోపం ఉన్నప్పటికి తల్లిదండ్రులు కాయ, కష్టం చూస్తు పెరిగిన హెప్సిభా చిన్నతనం నుంచి చదువులో మెరుగ్గా ఉంటుందని ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. దీనితోనే పదిలో ప్రతిభ కనభరిచి 529 మార్కులు సాదించిన హెప్సిబాప్రతిభా అవార్డుకు ఎంపికై మంత్రి నారయణ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలక్టర్ షాన్ మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. గత పది సంవత్సరాలుగా తమ కుమార్తెకు ఫెంకన్ రావడం లేదని తండ్రి వీరబాబు అధికారులకు తెలియజేసాడు. అవయవ లోపం ఉన్న చిన్నారికి పించన్ ఇప్పంచాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.



## అహ్మదాబాద్ విమాన
## ప్రమాదంపై ద్రిగ్భాంతి

**వేగుళ్ళ లీలాకృష్ణ**

**మండపేట. పెన్ పవర్.జూన్ 12:**



గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి గురువారం లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కూలిన ప్రమాద ఘటన ద్రిగ్భాంతికి గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్, మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.విమానంలో మొత్తం 242 మంది మృతి చెందటంతో పాటు విమానం కూలిన మెడికల్ కళాశాల విద్యార్థులు కూడా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో మృతుల కుటుంబాలకి అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అంగన్వాడీ
## ఒక చదువుల ఒడి



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 12:**
చిన్నారుల చదువులకు తొలి ఒడి అయిన అంగన్వాడీ కేంద్రాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి, ఎంపీడీఓ ఏ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. చింతలూరులోని 171 వ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సీడీపీఓ గజలక్ష్మి ప్రారంభించగా మాజీ ఎంపీటీసీ గుత్తుల విశ్వేశ్వరరావు అంగన్వాడీ చిన్నారులకు పలకలు అందజేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అలాగే అలమూరులోని ఖండ్రిగపేటలో నున్న 168వ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ రాజు ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడీ కేంద్రాల్లో బోధించే విద్యను ఆలంభనగా చేసుకుని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కృషి చేయాలని తల్లిదండ్రులకు వారు విజ్ఞప్తి చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం సాధించాలని ఆకాక్షించారు.సూపర్వైజర్లు టిఎస్వీ నాగలక్ష్మి, వై.అరుంధతి బి.వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పి.కృష్ణవేణి, సంధ్యారాణి, వరలక్ష్మి, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ఏడాది పాలన

## విజయోత్సవ ర్యాలీలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 12 :**
అభివృద్ధి వెలుగులతో, సంక్షేమ మెరుపులతో కూటమి ప్రభుత్వం ప్రగతి పథంలో ఏడాది పాలన పూర్తిచేసుకుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా కాకినాడ శాసనసభ్యులు శాసనసభ్యులు



వనమాడి కొండబాబు ఎన్డీయే కూటమి శ్రేణులతో కలిసి బాలాజీ చెరువు సెంటర్ నుండి మెయిన్ రోడ్డు, దేవాలయం వీధి మీదుగా తిరిగి బాలాజీ చెరువు సెంటర్ వరకు పాదయాత్ర చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నగర ప్రజలు, వ్యాపార వర్గాలు అడుగడుగున పూల వర్షం కురిపించి, భారీ గజమాలలుతో కొండబాబుకు బ్రహ్మరథం పట్టారు. నేడు తల్లికి వందనం సంక్షేమ పథకం అమలు చేయడంతో విద్యార్థుల చేత కొండబాబు, చిక్కాల రామచంద్రరావులు భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి కమ్ముకున్న చీకట్లను తొలగి, అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతూ సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అందిస్తూ ప్రచారంజికంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి చేసుకున్నదని, ప్రతి తల్లికి ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రతి విద్యార్థికి 15,000 తల్లికి వందనం సంక్షేమ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, దళిత జాతికి ముద్దుబిడ్డగా, బీసీ వర్గాలకు పెద్దన్నగా, కార్మికులకు అండగా, మైనారిటీ సంక్షేమానికి రథసారథిగా, చంద్రబాబు పాలన సాగించడం జరుగుతుందని, గత వైసిపి ప్రభుత్వ 5 ఏళ్ళ హయాంలో రహదారులకు పట్టిన గ్రహణం ఏడాది కాలంగా విడిందని, ఏడాది కాలంలో ఆంధ్ర రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువొత్తాయని, వైసిపి అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి చేరితే నేడు చంద్రబాబు అనుభవంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తే, నేడు చంద్రబాబు ఏడాది పాలనలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనింప చేయడం జరిగిందని, విజన్ – 2047 తో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, జనసేన నాయకులు పెసింగి ఆదినారాయణ, సుంకర తిరుమల కుమార్, గ్రంధి నారాయణరావు, వనమాడి మోహన్ వర్మ, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్, వనమాడి హేమంత్ కుమార్, తుమ్మల



రమేష్, ఒమ్మి బాలాజీ, ఆమన్ జైన్, అంబటి చిన్న, పిల్లి శివ కుమార్, మేడిశెట్టి చిన్ని, తాజుద్దీన్, మల్లిపూడి నాగ దీపిక, తుమ్మల సునీత, మూగు చిన్ని, కోపనాతి నాగ కుమారి, నల్లూరి తులసి శ్రీనివాస్, కొల్లు కుమారి, దాలమ్మ, రాఘవమ్మ, అల్లం రాజు, పెనుపోతు రాము, పినపోతు జీవరత్నం, పట్టా ధనలక్ష్మి, ఓలేటి పాండురంగడు, చొక్కా నానాజి, ఎలిపే శ్రీనివాస్, ఎరుపిల్లి రాము, మట్టా చిన్ని, పినపోతు దుర్గారావు, నులుకుర్తి మోహన్, మూగు రాజు, మోస పేతురు, సికోటి అప్పలకొండ, పోలిపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కండి కాలువ బ్రిడ్జి నిర్మాణం పై హర్షం



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జూన్ 12:**
కండి కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల సుమారు ఐదు గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని జెడ్.రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు అన్నారు. గండేపల్లి మండలం జెడ్.రాగంపేట గ్రామం నుంచి నాయకంపల్లి గ్రామం వెళ్లే దార్లో ఉన్నా కండి కాలువ పై బ్రిడ్జి నిర్మాణానికి కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను సర్పంచ్, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రయత్నాలు చేశాం అయిన ఫలితం దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రిడ్జికి 1.30 కోట్లు, గ్రామంలో సీసీ రోడ్లకు 40 లక్షలు నిధులు మంజూరు చేయడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కందుల బాబ్జి, ఉండవల్లి ప్రసాద్, యేసయ్య, శ్రీను, నారాయుడు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి సంఘ రిజిస్ట్రేషన్ పత్రం ఆవిష్కరణ



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 12**
మండల పరిధిలో 18 గ్రామాల స్వయంకృషి పెయింటర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని ఇన్చార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజు గురువారం ఆవిష్కరించి యూనియన్ కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ స్వశక్తిని నమ్ముకుని పనిచేసే ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తారన్నారు. అలాగే యూనియన్ లేబర్ కార్డు వల్ల ప్రభుత్వము నుండి అనేక రాయితీలు పొందవచ్చన్నారు. ఇందుకు పోస్ట్ ఆఫీస్ లో 750 రూపాయలు సబ్సిడీ డిపాజిట్ చేస్తే దాని ద్వారా ఇన్సూరెన్స్, లోన్స్, బిల్డింగ్ సెంట్రింగ్, స్ప్రే మోటార్స్ ఇలా అనేక రకాల ప్రభుత్వ రాయితీలు ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే ప్రతి దానికి మీరు కార్డు ద్వారా ఆన్లైన్ చేయించుకుంటూ ఉండాలని యూనియన్ సభ్యుల సౌకర్యం కోసం మా వంతు సహకారం అందిస్తామన్నారు. అవసరమైతే లేబర్ అధికారిని రాయితీలు వివరించటం కోసం మీ అందరికీ ఒక సభగా ఏర్పాటు చేయిస్తామన్నారు. అలాంటి అవగాహన సదస్సుల ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సువర్ణ అవకాశాన్ని పొందే విధానాన్ని తెలుసుకోవచ్చనీ ఎంపీడీవో రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ర్యాలీ సాంబయ్య, ఉపాధ్యక్షుడు పెందుర్తి సురేష్, కార్యదర్శి సామ్యూల్, సహాయ కార్యదర్శి గంటా మధు, కోశాధికారి యార్లగడ్డ మనోహర్, సభ్యులు కుడేలు సూరిబాబు నరుకుర్తి శ్రీనివాస్, రేలంగి హేమంత్, నేతల నరేష్, బుంగ విజయ్ బాబు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీ..

## విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న టిడిపి జనసేన బిజెపి నాయకులు







**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 12**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంవత్సరకాలం అవుతుందాన్ని గ్రామ నాయకులు అన్నారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామ టిడిపి కార్యాలయం వద్ద గురు వారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం కట్టంగ ర్యాలి మీదుగా ర్యాలీ నిర్వహించి రావులపాలెం లో నిర్వహించే ఎన్డీయే కూటమి విజయోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారతను ప్రాధాన్యతగా పెట్టిన వివిధ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో ఉపాధి అవకాశాలను సృష్టించడంలో చేస్తున్న ప్రయత్నాలు వివరించారు.వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతులకు మద్దతు ఇవ్వడం గ్రామీణ జీవనోపాధులను మెరుగుపరచడంలో ప్రభుత్వం మెరుగైన పనితీరులకు కనపరుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ టిడిపి అధ్యక్షులు పెండెం వెంకన్న,పేర్చర్ల పుల్లమ్మరాజు వర్మ, మెర్ల నాగేశ్వరరావు, మద్దూరి సుబ్బారావు, బందెల గురయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు

# సంక్షేమమే కూటమి ప్రభుత్వం జయం

## ఏడాది పాలన రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబిస్తోంది.. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు








**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 12**
రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 2023-24 సంవత్సరానికి రాష్ట్ర స్థూల ఆర్థిక ఉత్పత్తి (జిఎస్ డీపీ) రూ.15,40,000 కోట్లుగా అంచనా వేయబడింది, ఇది బలమైన ఆర్థిక పనితీరును సూచిస్తుంది. రాష్ట్ర ప్రగతికి ఇది సూచిక.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పురస్కరించుకుని కొత్తపేట నియోజక వర్గం ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో రావులపాలెం లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి: ఆర్థిక అభివృద్ధి పురోగతికి మద్దతుగా రోడ్లు, వంతెనలు, భవనాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం మెరుగు పరచిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారతను ప్రాధాన్యతగా పెట్టిన వివిధ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడంలో చేస్తున్న ప్రయత్నాలు వివరించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతులకు మద్దతు ఇవ్వడం గ్రామీణ జీవనోపాధులను మెరుగుపరచడంలో ప్రభుత్వం మెరుగైన పనితీరులకు కనపరుస్తోందన్నారు.ఏడాది కాలంలో కొత్తపేట నియోజక వర్గంలో 150 కోట్ల పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గుంతల రోడ్డులను ఆధునికరించడం, గ్రామాలలో రహదారులు, డ్రైన్లు ఆధునీకరణ, రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం. యువతకు ఉపాధి కొరకు జాబ్ మేళాల నిర్వహణ జరిగిందన్నారు.. ఉచిత ఇసుక విధానం శాంతి యుత వాతావరణ. పర్యాటక రంగం పై ప్రత్యేక శ్రద్ధ., వివరించారు.పర్యాటకంలో భాగంగా ఆత్రేయపురంలో పడవల పోటీ ఏర్పాటు..దేవాలయాల బుద్ధి తో పాటు ..లొల్ల లాకులు ఆధునీకరణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు..కూటమి ప్రభుత్వం కలిసికట్టుగా తీసుకున్న చర్యలతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోందని జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరు అద్భుతంగా ఉందని బిజెపి ఇంచార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ అన్నారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి, ఈదల సత్తిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, కూసంపూడి రామకృష్ణం రాజు, గనిశెట్టి వీరేష్, తోట స్వామి, సూరపురెడ్డి సత్య, కంఠంశెట్టి చంటి , గుత్తుల పట్టాభిరామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా

# హెల్మెట్ ధరించండి

## జగ్గంపేట సీఐ వై ఆర్ కె




**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:**
ద్విచక్ర వాహనదారులు బైక్ నడిపే వారితో పాటుగా వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ సూచించారు. గురువారం గండేపల్లి జాతీయ రహదారిపై జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ వాడడం వల్ల కలిగే ఉపయోగాలను వారికి వివరించారు. గతంలో హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి జరిగిన ప్రమాదాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. బైక్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితమైన ప్రయాణంతో మీ గమ్యస్థానానికి చేరుకోవచ్చున్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ద్వారా

# రైతులకు సాంకేతిక పరిజ్ఞానం

**గంగవరం, పెన్ పవర్, జూన్ 12:**
వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ద్వారా రైతాంగానికి సాంకేతిక పరిజ్ఞానం , అవసరమయ్యే సమాచారాన్ని శాస్త్రవేత్తల ద్వారా తెలియజేసి రైతులను చైతన్యవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆశయమని పలువురు శాస్త్రవేత్తలు అన్నారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ప్రీ ఖరీఫ్ క్యాంపెయిన్ లో భాగంగా గురువారం కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం భారతీయ వాణిజ్య పంటల పరిశోధనా సంస్థ లకు చెందిన శాస్త్రవేత్తల బృందం గురువారం మండలంలోని కుసుమరాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటకాలములో అధిక దిగుబడులు పాటించవలసిన పద్ధతులు జీడిమామిడి, కరపెండలం మొదలగు పంటల సాగులో యాజమాన్య పద్ధతులను సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే రాజేంద్రప్రసాద్ వివరించారు. పశువుల పోషణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం లో మెలకువలు పాటించి ఆర్థికంగా ఎలా అభివృద్ధి చెందాలో శాస్త్రవేత్త వీరాంజనేయులు వివరించారు. మహిళలు ఖాళీ సమయాల్లో స్వయంగా వారి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆరోగ్యపరంగా వారు తీసుకోవాల్సిన ఆహార నియమాలు ఆర్థికంగా ఎదుగుదల తదితర అంశాలపై శాస్త్రవేత్త సుమన్ కళ్యాణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిటీఆర్ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ కస్తూరి కృష్ణ ,డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ రవిశంకర్, కెవికె శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్, వీరాంజనేయులు ,మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్, ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 12**
మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో ఎంపీపీ యూపీ స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను గురువారం గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. పంపిణీ చేసిన మిత్ర కిట్లను ఆయన పరిశీలించారు. అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్లు, సాక్సులు, డిక్షనరీలు, బ్యాగులు, బెల్టులు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉచితంగా అందిస్తున్న ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలమూరు ఎస్టిఓగా

# సుజాత బాధ్యతలు స్వీకరణ



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 12**
స్థానిక ఉప ఖజానా అధికారిగా వి.సుజాత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రాజమహేంద్రవరం ఎస్టిఓ గా ఆమె విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అలాగే ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్టిఓ హైదర్ అలీ చింతూరు బదిలీపై వెళ్ళారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్టిఓ సుజాత మాట్లాడుతూ తన పరిధి మేరకు విధులు సక్రమంగా నిర్వహిస్తూ పరిపూర్ణమైన సేవలు అందిస్తామన్నారు. దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. దీంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పెన్షనర్స్ సంఘ నేతలు ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా స్థాయి యోగా పాటల పోటీలకు నేరుగా అవకాశము

## కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు/ గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 12:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నెల రోజుల యోగా కార్యక్రమాలు ప్రజలలో మంచి మార్పులు తీసుకొస్తున్నాయని పాడేరు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు.జూన్ 14న జరిగే యోగా కార్యక్రమాల కోసం మండల సచివాలయాల్లో నమోదైన యోగ వెన్యూలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి యోగ కేంద్రంలో 40 నుండి 50 మంది పాల్గొనే విధంగా, యోగ నిపుణుల సమక్షంలో యోగ సాధన చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 352 సచివాలయాల్లో 3300 యోగా వెన్యూలు ఇప్పటికే నమోదు అయినట్లు వెల్లడించారు. ఈ వివరాలను సచివాలయాల లాగిన్లలో పొందుపర్చాలని తెలిపారు.అదేవిధంగా, యోగా పాటల పోటీలు కూడా ఏర్పాటు చేయబడుతున్నాయని, గ్రామ, మండల స్థాయిలలో పాల్గొనలేని వారు జిల్లా స్థాయిలో నేరుగా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని కలెక్టర్ సుభవార్త చెప్పారు. జూన్ 13, 14 తేదీలలో జరగనున్న యోగా పాటల పోటీల్లో తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో ఎవరికీ నచ్చిన భాషలో పాటలు పాడవచ్చని వివరించారు. జిల్లాలో విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి రూ.1,00,000 నగదు బహుమతి లభిస్తుందని చెప్పారు.పోటీలో పాల్గొనదలచిన వారు జేసి లాగిన్ ద్వారా తమ పేర్లు నమోదు చేయవచ్చని, లేదా ఆయుష్ విభాగం డాక్టర్ మౌనిక (ఫోన్ నంబర్: 9381148549)ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.
కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, యోగా ద్వారా ప్రజల జీవన విధానంలో శారీరక, మానసిక, విజ్ఞాన పరంగా మంచి మార్పులు రావడాన్ని గమనిస్తున్నామని చెప్పారు.
ఇటీవల 21 వేల మంది విద్యార్థులతో సూర్యనమస్కారాలు చేయించి ప్రపంచ రికార్డు సాధించిన విషయాన్ని గుర్తు చేస్తూ, జూన్ 21న విశాఖపట్నం బీచ్ రోడ్‌లో జరిగే ఐదు లక్షల మందితో నిర్వహించనున్న భారీ యోగా కార్యక్రమంలో గిరిజన విద్యార్థులు 25 వేల మందితో గిన్నిస్ రికార్డు సాధనకు సన్నద్ధమవుతున్నారని వివరించారు.

# గొడవలు పడితే కఠిన చర్యలు తప్పవు




జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 12:
ఇష్టానుసారం అందరితో గొడవలు పడుతూ తిరిగే వారిపై చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎక్కువ కేసుల్లో ఇన్వాల్వ్ అయితే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామన్నారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు రిపోర్ట్ ఇచ్చుకోవాలి తప్ప ఎదుటి వారి మీద దాడులు చేయటం, ఒకళ్ళను ఒకరు గాయ పరచుకోవటం వంటి శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కౌన్సిలింగ్ పేర్కొన్నారు.

## విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలకు
# వచ్చేలా కృషిచేయాలి
### మండల విద్యాశాఖ అధికారి పి. వరప్రసాద్





ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 12
2025-26 విద్యా సంవత్సరంలో మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలు పునః ప్రారంభమైనవని ఆత్రేయపురం మండల విద్యాశాఖాధికారి పి. వర ప్రసాదరావు అన్నారు.గురు వారం బొబ్బర్లంక, వెలిచేరు గ్రామ పాఠశాలలను పర్యటించిన ఆయన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణలో తగు సూచనలు చేశారు. మండలంలో 53 ప్రభుత్వ, 12 ప్రవేట్ యాజమాన్య పాఠశాలలు వేసవి శెలవుల అనంతరం గురు వారం తిరిగి ప్రారంభమయ్యాయని అన్నారు. అన్ని యాజమాన్య పాఠశాలలు విధిగా 2025-26 విద్యా సంవత్సర కాలెండరును అనుసరించి పాఠ్యప్రణాళిక తయారుచేసుకుని, సిలబస్, విద్యా సంబంధ కార్య క్రమాలు సకాలంలో పూర్తి చేసు కోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిక్షనరీలు అందించామన్నారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం పక్కాగా రుచికరంగా నిర్వహించాలన్నారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్లు పరిశు భ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పద్మావతి, పోలారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో జ్ఞాన వృక్షాలు విద్యార్థులు
# బంజారా భజరంగీ బేరి

టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 12:
నామవరం గ్రామంలోని అంగన్వాడి 2 కేంద్రాల నందు మరియు రేచర్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు 70మంది విద్యార్థులకు బంజారా భజరంగీ భేరి సంఘ నాయకులు పలకలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చే ఆయుధం విద్య మాత్రమేనని, విద్యార్థుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులని అన్నారు. నామవరం గ్రామ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన పిల్లలకు విద్యారంగంలో సహకారం అందించేందుకు సంఘం తరపున పలకలను పంచడం జరిగిందని అన్నారు. రేచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు శివ నాయక్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే బాల బాలికల్లో విద్యాబీజాలు బలంగా నాటితే, భవిష్యత్తులో వారు మహా జ్ఞాన వృక్షాలుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ ప్రేమ్ చంద్, ఆలోతు హనుమంతరావు, ధరావత్ రమేష్, లకావత్ రామ చంద్ర రావు, బాణావత్ శ్రీనివాస్, గాంధీ మరియు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రగతి పథంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన
### -కిర్లంపూడి నుండి విజయోత్సవ ర్యాలీ ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ.

కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 12 :
ప్రగతి పథంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా కొనసాగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే,టిటిడి పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం సింహాద్రిపురం అడ్డురోడ్డు వద్ద కోటి 25 లక్షల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఎక్కడా రాష్టంలో తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



జగ్గంపేట నియోజకవర్గం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపిపి తోట రవి, తోట గాంధీ,జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడపా భరత్,ఉప సర్పంచ్ గౌతు జగన్నాధ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, టిడిపి నాయకులు కుర్ల చినబాబు, తూము కుమార్, కాళ్ళ వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ, వీరంరెడ్డి కాశీ బాబు,నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, కంచుమర్తి రాఘవ,బొదిరెడ్ల సుబ్బారావు,గంధం ఈశ్వరరావు,జ్యోతుల రాంబాబు, కర్ణాకుల పెదకాపు,జంపన రవివర్మ, గండే కాశీ, కంటా శ్రీను, మాదిరెడ్డి సూరిబాబు,సూరిశెట్టి వెంకటశివ,ఆళ్ళ బాబులు,సూతి శ్రీను,నంది బాలకృష్ణ,కందా సత్యానందం, కాకిలేటి రాయుడు,ఎంపీడీఓ, బావిశెట్టి హరికృష్ణ,తహసీల్దార్ జె చిరంజీవి,పంచాయతీరాజ్ శాఖ డిఇ, ఉమాశంకర్ పలు శాఖల అధికారులు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి





గంగవరం, పెన్ పవర్, జూన్ 12:
రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పూర్తి నేపథ్యంలో చేపట్టిన విజయోత్సవ కార్యక్రమం టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి మాట్లాడుతూ రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ లో ఇచ్చిన పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. తొలిత పాత గంగవరం నుండి కొత్త గంగవరం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి స్థానిక వై జంక్షన్లో భారీ కేకును కట్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,టిడిపి రైతు రాష్ట్ర రైతు కార్యదర్శి కనిగిరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం..



అడ్డతీగల ,పెన్ పవర్, జూన్ 12
అడ్డతీగల దేవి గుడి సెంటర్లో కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు జె రమణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నతికి కృషి చేస్తుందని రాబోవు రోజుల్లో ఈ కృషి ఫలితాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత చేరువవుతాయని, సంక్షేమం దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు తీస్తోందని ఆయన అన్నారు. బిజెపి జిల్లా సెక్రెటరీ ఈ స్వప్న కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, ఈ ప్రభుత్వం ఇలానే కలిసి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు ,బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### టీడీపీ నాయకుడు మేడిది శ్రీనివాస్



పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 12:
సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకుడు మేడిది శ్రీనివాస్ అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిధిలోని కట్టమూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు మేడిది శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే పేదల సేవలో పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తేవడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు, పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేయడంతో ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అడపా గంగాధర్, దిబ్బిడి రాజబాబు, చేవ సీతారామరాజు, గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భోజన పథకం విద్యార్థులకు వరం
### జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా





పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 12:
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆర్.బీ.కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ విద్యార్దులకు మెరుగైన వనరులు, వసతులు కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాన్న భోజన పథకం అమలు చేస్తోందని ఆయన తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, డివైఈఓ ఈరంకి ప్రభాకరశర్మ, ఎంఈఓ వి.ఆర్.కె.చౌదరి, టీడీపీ నాయకుడు నూనె రామారావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిలుస్తుంది..
### విద్యార్థులకు అక్షరాభిషేకం ప్రారంభం..



ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 12
ఆత్రేయపురం మండలం, ర్యాలి సెక్టార్, ర్యాలి గ్రామం లో శ్రీ ఉమాక మండలేశ్వర స్వామి దేవస్థానం అన్న దాన సత్రం లో గురువారం సచివాలయం పరిధిలో " మన అంగన్ వాడి పిలుస్తుంది, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా సాముహిక అక్షరాభ్యాసం" చేయించడమైనది.ఈ కార్యక్రమము సి.డి. పి.ఓ గజలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ (ప్రదావత్రి) అంగన్వాడి వర్కర్స్,సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు పెండేం వెంకన్న బందెల గుర్రయ, మెర్ల నాగేశ్వర్రావు, పాలింగి రవిచంద్రగారు, షేక్ గౌసు, మద్దూరి సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు.

## సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం..



అడ్డతీగల ,పెన్ పవర్, జూన్ 12

అడ్డతీగల దేవి గుడి సెంటర్లో కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు జె రమణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నతికి కృషి చేస్తుందని రాబోవు రోజుల్లో ఈ కృషి ఫలితాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత చేరువవుతాయని, సంక్షేమం దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు తీస్తోందని ఆయన అన్నారు. బిజెపి జిల్లా సెక్రెటరీ ఈ స్వప్న కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, ఈ ప్రభుత్వం ఇలానే కలిసి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు ,బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటలో వాటర్ ట్యాంకర్ ద్వారా మంచి నీళ్లు పంపిణీ మంత్రి సుభాష్



కె గంగవరం పెన్ పవర్ జూన్ 12:

కే గంగవరం మండలం కోట గ్రామంలో ప్రజలు మంచినీరు లేక అవస్థలు పడుతున్నారు. కుళాయిల్లో పురుగులు వస్తున్నాయని మంత్రి సుభాష్ కి తెలపడంతో గురువారం ఉదయం మంత్రి సుభాష్ స్పందించి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా కోట గ్రామానికి వాటర్ ట్యాంకర్ పంపించి దంగేరు నుంచి మిన్నర్ వాటర్ తెప్పించి ప్రజలకు పంపిణీ చేశారు.కోట గ్రామంలో మంచినీటి చెరువు శుభ్రం చేసి మంచినీరు వచ్చేవరకు వాటర్ టాంకర్ తిరుగుతుందని సీనియర్ టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు.కోట గ్రామంలో ప్రజలకు వాటర్ ట్యాంకర్ రావడంతో మంత్రి సుభాష్ కు తన తండ్రి సత్యం కు అభినందనలు తెలిపారు.

## మంత్రి సుభాష్ చొరవతో 15 ఏళ్ల తర్వాత త్రాగునీటి కల్పన

### గ్రామస్థుల హర్షాతిరేకం

కాజులూరు, పెన్ పవర్, జూన్ 12:

కాజులూరు మండలంలోని దుగ్గుదూరు శివారు పొలమూరు పాడు గ్రామ ప్రజల చిరకాల వాంఛ తీరింది. గత 15 సంవత్సరాలుగా తాగునీటి కోసం స్థానిక బావులు, ఆర్‌ఓ ప్లాంట్లపై ఆధారపడుతున్న ఈ గ్రామానికి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.మంత్రి ఆదేశాల మేరకు



కుయ్యేరు గ్రామం నుంచి కోలంక గ్రామపంచాయతీకి వెళ్లే త్రాగునీటి లైన్‌ను పొలమూరు పాడులోకి మళ్లించడంతో గ్రామస్తుల సమస్య తొలగింది. గురువారం గ్రామానికి వచ్చిన మంత్రి స్వయంగా త్రాగునీటి సరఫరా ప్రారంభించడంతో, ఆనందభరితులైన గ్రామస్థులు ఆయనకు జేజేలు పలికారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, "ప్రతి గ్రామానికీ మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం," అని స్పష్టం చేశారు. గ్రామంలో సుమారు 30 మీటర్ల రహదారి నిర్మాణం,లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించించారు.అలాగే, పంట పొలాలకు నీటి సరఫరా అడ్డుకుంటున్న వ్యక్తిపై రైతుల వినతిపత్రం ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పొలమూరుపాడు ప్రజల నోళ్లలో – "నీరు ఇచ్చిన మా నీరాజనం, సుభాష్ గారు!" అంటూ ఆనందం తో ఉప్పొంగిపోయారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. రాంబాబు, సర్పంచి పోతు వెంకటలక్ష్మి జ్యోతికుమార్, కోటిపల్లి సాగునీటి పంపిణీ సంఘం అధ్యక్షులు లఖాని కృష్ణ చైతన్య, నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్య నారాయణ రాజు, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి( డాక్టర్ బాబు), దూడల శంకరనారాయణ, రొక్కాల సత్తిబాబు, మేడిశెట్టి పెద్ద, దేగల సతీష్, కార్యదర్శి కె. అనంతలక్ష్మి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 125 కోట్లతో రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి

## ఏడాదిలో హామీలన్నీ నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం మాది

కె గంగవరం పెన్ పవర్ జూన్ 12:

గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో పలు అభివృద్ధి చేసామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలో విజయోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఏడాది కూటమిపాలన అభివృద్ధి,సంక్షేమం దిశగా సాగిందని అన్నారు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని కూటమి ప్రభుత్వం జన రంజక పాలన అందిస్తుందన్నారు. ప్రజలందరి ఆకాంక్షల మేరకు పని చేస్తూ ప్రజా ప్రభుత్వంగా, మంచి ప్రభుత్వంగా మన్ననలు పొందుకున్నామని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ప్రత్యేకంగా తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా అన్నారు.రూ. 125 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గానికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం కోసం 11.5 కోట్లు, వెల్ల గ్రామం వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి 3.3 కోట్లు, రామచంద్రపురం డిగ్రీ కళాశాలకు 5 కోట్లు, నాబార్డు ద్వారా మేజర్ కనెక్టింగ్ రోడ్లు 9 కోట్లు, ఆర్ అండ్ బి ద్వారా గుంతల రోడ్డు నిర్మాణానికి 8 కోట్లు, గొల్లపాలెం కుయ్యేరు రోడ్డుకు 32 కోట్లు, రామచంద్రపురం పురపాలక సంఘం ద్వారా అభివృద్ధి పనులు 16.19 కోట్లు, ఎంపీ లాడ్స్ ద్వారా 60 లక్షలు, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా 19.35 కోట్లు, సిసి రోడ్లు, డ్రైలు నిర్మాణానికి 17.22 కోట్లు, పిఎం కిసాన్ ద్వారా 3 కోట్లు, అంగన్వాడి నిధులు 4 కోట్లు, ఇరిగేషన్ పనుల కోసం 8 కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 90 లక్షలు, పశుసంవర్ధక ద్వారా 2.5 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేపట్టమన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా మహిళలకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 30 జాబ్ మేళాలు నిర్వహించి 2 వేలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా రామచంద్రపురంలో ఒక ఆసుపత్రి నిర్మించి అన్ని రకాల వైద్య సేవలు,



భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే 4 ఫ్రీజర్ బాక్సులు, 2 వాటర్ ట్యాంకులు సమకూర్చామన్నారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం గాలికొదిలి వేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్నామన్నారు. డూప్లికేషన్ పేరుతో ఆపిన పథకాలు మళ్లీ పునరుద్ధరించి అమలు చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో కొత్తగా ఏడు ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి దెబ్బతిందని, పెద్ద పరిశ్రమలను కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి పార్టీ అభివృద్ధి చూడలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా డైవర్స్ పాలిటిక్స్ మాని బుద్ధిగా ఉండకపోతే, ప్రజలు క్షమించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, కొత్త పరిశ్రమల స్థాపన కోసం, నిరుద్యోగ నిర్మూలన కోసం సుమారు 8 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చి, ఐదు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కూటమి పాలనకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, వారి ఆకాంక్షకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

## పాలకుల్లారా ప్రభుత్వానికి

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు

### -సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర

కిర్లంపూడి, పెన్ పవర్ జూన్ 12:

కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించి ప్రమాణస్వీకారం చేసి అధికారంలోకివచ్చి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా కూటమి విజేతలు అందరికీ సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. కిర్లంపూడి మండలం ఎస్ తిమ్మాపురం గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకునే క్రమంలో బొంతు బుజ్జిబాబు నూరు శాతం వికలాంగత్వంతో ఎన్నో అవస్థలు పడుతున్న పరిస్థితిని బుజ్జిబాబు తల్లిదండ్రులు సూర్యచంద్రకు వివరించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంచానికే పరిమితమైన ప్రతి ఒక్కరికి15000 రూపాయలు పింఛన్ అందజేస్తామని ఎన్నికల ముందు చెప్పారని గత 12 నెలల నుండి 15వేల రూపాయలు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నామని నేటికీ న్యాయం జరగలేదని బుజ్జిబాబు తల్లిదండ్రులు సూర్యచంద్ర వద్ద ఆవేదన చేశారు వాపోయారు.ఈ సందర్భంగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి పింఛన్ పెరిగే విధంగా అధికారులకు వివరించి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని సూర్యచంద్ర వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ విజయోత్సవాలు చేసుకోవడం తప్పుకాదని, ప్రతిక్షణం బాధ్యతతో బాధితులకు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తూ మంచి పరిపాలన ప్రజలకు అందివ్వాలని సూర్యచంద్ర గెలిచిన కూటమి విజేతలను కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ప్రభుత్వ పథకం అర్హులందరికీ అందే విధంగా తగిన బాధ్యత తీసుకోవాలని కోరారు, ప్రతి గ్రామంలోనూ ఐదు నుండి పదిమంది మంచానికే పరిమితమైన వారు ఉన్నారని,కొందరు



సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా ఉండటం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని సూర్యచంద్ర తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే బాధితులకు న్యాయం జరగడం కోసం బాధితులతో జిల్లా కలెక్టర్ గారిని కలుస్తామని తెలిపారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా







### -వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 12:

నియోజకవర్గంలో గిరిజన గ్రామాల్లో త్వరలోనే పర్యటించి గిరిజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కృషి చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మండలంలో బౌరేఖ గిరిజన గ్రామంలో ముద్రగడ గిరిబాబు సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ అధ్యక్షతన వైసీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో గిరిజనుల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో శేశెట్టి కోదండ, రామిశెట్టి నాని, బంకు శ్రీను,కృష్ణ, లక్ష్మి, అమరాధికాశి తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనపై గాజువాకలో కూటమి నేతల సంబరాలు





• సుపరిపాలన పై కరపత్రం ఆవిష్కరణ

**గాజువాక: పెన్ పవర్, జూన్ 12:** రాష్ట్రంలో సుపరిపాలనకు ఏడాది పూర్త యిన సందర్భంగా విశాఖ జిల్లా,పాత గాజువాక తెదేపా కార్యక్రమంలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో నేతలు భారీ కేక్ ను కట్ చేసి,అనంతరం ఏడాది పాలనపై ముద్రించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతున్నదని తెలిపారు.గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనలో రాష్ట్రం అన్నింటా వెనకబడిందన్నారు.వెంటిలేటర్ పైనుంచి ఇప్పుడిప్పుడే పైకి వస్తున్నామని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి రెండు కళ్ళులాంటివారని నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నేతలు అని కొనియాడారు.వైసీపీ పాలనలో బటన్ లు నొక్కడమే తప్ప అభివృద్ధి అన్నది శూన్యమని పేర్కొన్నారు.రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో పాత గాజువాక గోల్డ్ గాజువాకగా మారనుందని తెలిపారు.మూడు పార్టీలు ఐక్యంగా ముందుకు వెళ్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి ఏచేస్తున్నాయని తెలిపారు.కార్యక్రమంలో కూటమి కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,బొండా జగన్,రాజాన రామారావు,రౌతు శ్రీనివాస్ ,ఇల్లపు లక్ష్మీ ప్రసాద్, బిజెపి కృష్ణంరాజు రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్, నాయకులు గంధం వెంకటరావు,విజయ్ కుమార్,నాగేశ్వరరావు,రాంబాయి,ఉషారాణి,మధులత తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో జనసేన శ్రేణుల సంబరాలు

• కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పండుగలా ఉత్సవాలు





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ జూన్ 12 :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా విశాఖ జనసేన నగర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతంపేటలోని జనసేన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, ఈస్ట్ ఇంచార్జ్ బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. "నాటి రాక్షస పాలన నుండి ప్రజలను విముక్తి చేసేందుకు ఈ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోంది. మంచి పాలన అందించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోంది," అని వారు స్పష్టం చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తుండటం శుభ సూచకం అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ, జనసేన నేతలు మాసిపోగు రాజు, జీకే, శంకు వెంకటేశ్వరరావు, మత్రివేముల శ్రీనివాసరావు, వీర మహిళలు కొల్లి సింహాచలం, యజ్ఞశ్రీ, శ్రావణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. జనసేన వివిధ వార్డుల అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రభుత్వ భూమిలోనే సీసీ రోడ్డు వేసేందుకే నిర్ణయించాం....

• నాతవరం తహశీల్దార్ ఎ.వేణుగోపాల్.....



**నాతవరం, పెన్ పవర్ (జూన్ 12):** మండలంలో గల చెర్లోపాలెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వ భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి నిర్ణయించగా కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నాతవరం తహశీల్దార్ ఎ.వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం ప్రకారం అక్కడ రోడ్డు వేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కానీ దీన్ని కొంత మంది అడ్డుకుంటున్నారని,కొంతమంది పార్టీ నాయకులు పై తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు.ప్రభుత్వ నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏడాది పాలన పై టిడిపి వేడుకలు





**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూన్ 12:-** రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు, సూపర్ ఎంపీటీసి ఎం సింహాద్రి ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలో గిరిజన ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, తోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కే దన్ను రావు, నాయకులు కే గంగాధర్, భూత్ ఇంచార్జ్ ఎం భీమరాజు, లైకొన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 12:**సిపిఐ భారత్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభ కొయ్యూరు మండలం లోని రావణ పల్లి లో జరిగింది.20వ మహాసభ కు ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని బాలే పెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.సభ అధ్యక్షుడు ఉల్లి సూరిబాబు అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుల్లు సత్యనారాయణ రావణ పల్లి ఎంపీటీసి ఇదువాడ సత్యవాణి రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జత్తు కుమార్ గొలుగొండ మండలం కార్యదర్శి రాధాకృష్ణ మహిళా సభ్యురాలు భవాని ఉమ్మడి జిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షులు శివలింగ కొండలరావు హెడ్ క్వార్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షుడు మహిళ అధ్యక్షురాలు లక్ష్మి దర్శి సతీష్ మాదల సత్యనారాయణ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇదువాడ దేవుడు వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం



**గాజువాక : పెన్ పవర్, జూన్ 12:**ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం గురువారం గాజువాక 72వ వార్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. బిజెపి నాయకుడు కేవిఆర్ ,స్కూల్ హెడ్ మాస్టర్ రమాబాయి ,నాగేశ్వరావు ,రంగనాయకులు ,మనోహర్ ,రాజశేఖర్ ,రాముసాయుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దానికి ప్రతి రోజు నీరు పోసి పెంచాలని కోరారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

• ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలనకు ఏడాది పూర్తి
• నగర మేయర్ పీలా శ్రీనివాసరావు .



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూన్ 12 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది కాలం పూర్తి అయిందని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూట మి ప్రభుత్వం రాష్ట్ర పరిపాలన చేస్తుందని , అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి జరుగు తున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా బిజెపి,జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పొరే టర్ల తో కలిసి కేక్ ను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నగర మేయర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలన కు ఏడాది పూర్తయిందని ,అందుకు రాష్ట్ర ప్రజలు ఓట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన సందర్భంగా ఎంతో సంతోషంగా వేడుకలు జరుపుకుంటు న్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొని వెంటనే వృద్ధులకు 4000 దివ్యాంగు లకు 6000 రూపాయలు పింఛన్లను పెంచారని, గత ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లను ను తెరచి ఎంతో మంది పేద ప్రజలకు 5 రూపా యలకే కడుపునిండా ఆహారాన్ని పెడుతున్నార ని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థి తిని కొల్లగొట్టినప్పటికీ అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్క టి నెరవేరుస్తుందని తెలిపారు. అందులో భాగం గా నేడు తల్లికి వందనం ప్రారంభించారని, ఇప్ప టికే దీపం పథకం అమల్లోకి తీసుకొచ్చారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధిత కాలంలో నిరుద్యోగ భృతి కు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ విశాఖను ఆర్థిక రాజధానిగా నెలకొల్పేం దుకు అనేక ఐటీ ప్రాజెక్టులు ఈ రాష్ట్రానికి తీసుకు వస్తున్నారని, వైఎస్సార్సీపీ నాయ కులు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని దుష్ప్ర చారం చేస్తున్నారని అది రెడ్ బుక్కు కాదని ప్రజా పాలన బుక్ అని తెలుసుకోవాల న్నారు. అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి దిశగా మేయర్ గా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నా నని, అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు కల్పించడానికి ప్రణాళికలు చేపడుతు న్నానని, ప్రజా సంక్షేమమే దిశగా జీవీఎంసీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, విశాఖ నగరంలో ప్రజాప్రతినిధులు, వార్డు కార్పొరేటర్లు సహకారంతో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు చేపడుతున్నామని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి యోగాను పరిచయం చేసి 10 సంవత్సరాల పూర్తయి 11వ ఏట అడుగుపె డుతున్న సందర్భంగా విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమాలను 11 అంతర్జాతీ య యోగా దినోత్సవం అయిన జూన్ 21న నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు తోపాటు చరిత్రను ఈ విశాఖ నగరం సృష్టిస్తుందన్నారు. అందుకు విశాఖ నగర ప్రజలందరూ యోగాంధ్ర 2025 కార్యక్రమాలు పాల్గొని యోగా దినోత్స వం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కూటమి కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ టిడిపి కార్యాలయంలో వన్ ఇయర్ వేడుకలు





**అనకాపల్లి, పెనపవర్, జూన్ 12:**పట్టణం గవరపాలెం లో స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన సందర్భంగా ఏడాది పాలనా 70% హామీలు నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వందే ఏడాది పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని అనకాపల్లి పట్టణ టిడిపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వ వన్ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏడాదిలోనే ఉత్తరాంధ్రకు లక్ష కోట్లు పెట్టుబడుల ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని నరేంద్ర మోదీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ త్రిమూర్తుల్లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని ఇచ్చిన హామీలన్నిటి ని నెరవేరుస్తున్నారని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ % ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.టిడిపి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిజేశారు. కేక్ కటింగ్ అనంతరం పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపించారు.పార్టీ శ్రేణులంతా జై నరేంద్ర మోదీ జై చంద్రబాబు నాయుడు జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

# "యువత"ను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం...!

## కూటమి ప్రభుత్వ నేతలకు డౌనూరు ఎంపీటీసీ సూటి ప్రశ్న...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 12 :** సంవత్సర కాలంగా ఫీజు రీయింబర్స్మెంట్,ఉద్యోగ, ఉపాధి ,కల్పించకుండా, నిరుద్యోగ భృతి,ఇవ్వకుండా యువతను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు మండిపడ్డారు.మోసానికి గురైన విద్యార్థులకు, యువతకు బాసటగా నిలిచే క్రమంలోపార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుఅల్లూరి జిల్లా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు మేరకు అలాగే,కొయ్యూరు మండల,వైసిపి పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు పిలుపు మేరకు

శుక్రవారం జరిగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతారు. మనం అల్లూరి జిల్లాలో నిరసనలు తెలపటానికి మన మండలం నుండి భారి ఎత్తున సంఖ్య బలంతో బయలుదేరుతదని. ,ఎంపిపి,జడ్పీటిసి లకు, ఎంపిటిసి,వైస్ ఎంపిటిసి లకు,సర్పంచ్,వైస్ సర్పంచ్ లకు, జిల్లా సభ్యులు,వార్డు సభ్యులు,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ లకు ,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసి లకు, మాజీ డైరెక్టర్ లకు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలకు,పాత,కొత్త నాయుకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అలాగేఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని యువజన, విద్యార్థి విభాగ నాయకులను సమన్వయం చేసుకొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టవలసిందిగా యువతను ఆయన కోరారు.

## దసరా నుంచి మెట్రో పనులు షురూ...



హైదరాబాద్ పెన్ పవర్: విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించిందిమరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు-కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. ఆందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

## కమలం క్యాడర్ లో నిరుత్సాహం

## నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు

విజయవాడ, జూన్ 12, (న్యూస్ పల్స్): ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్నది పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంధ్రీశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురంధ్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలుగైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణంలో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటాయించిన విషయంలో జరగలేదని అంటున్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని... పురంధ్రీశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచనల మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంధ్రీశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంధ్రీశ్వరితెతకవైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు దక్కకుండా పోయాయని, ఇప్పటికైనా తర్వాత భర్తీ కాబోయే పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

## వైజాగ్ నుంచి నేరుగా అబుదాబి

విశాఖపట్టణం, జూన్ 12, (న్యూస్ పల్స్): ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచేందుకు విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఈ సేవలను వారానికి నాలుగు రోజులు నడపనుంది. జూన్ 15 నుండి విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య కూడా విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జూలై 2 నుండి విజయవాడ నుండి కర్నూలుకు ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 (శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు). విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వరకు వెళ్తుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్‌దేవా ఈ విషయాన్ని తెలిపారు.విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్‌లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్‌కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ మేరకు సౌరభ్ సచ్‌దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్‌కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్‌లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్‌లో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కాబోవ్వు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాలు బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

# ఏడాదిలో ఎంతో పరిణితి

హైదరాబాద్ పెన్ పవర్: నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థులు సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్.ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుడింతై అన్నట్టు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతోపాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టీడీపీని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్.నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబును అనుసరిస్తూనే పాలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటీ అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయి అని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా

ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో

సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విందుకు పిలిచారంటే లోకేష్ పరిణితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టీడీపీ భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

# 16 గజాల్లో 3 అంతస్తులా.. కూల్చేయండి



హైదరాబాద్ పెన్ పవర్: 16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తుండటం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో చర్చనీయాంశమైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఈ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తక్కువ స్థలంలో ఇంత పెద్ద నిర్మాణం ఎంతవరకు సురక్షితమని ప్రజలు అనుకుంటున్నారు.16 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవనం కట్టడం సాధ్యమా.. నో డౌట్ అసాధ్యమనే సమాధానం వస్తుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం 16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనాన్ని నిర్మించాడు. ఏం జరిగిందని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు తెలిశాయి.. ఈ భవనం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమగోదావర జిల్లా ఉండి నియోజకవర్గంలో నిర్మించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.. దీనిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆ ప్రాంతానికి వెళ్లారు.. ఈ భవనాన్ని చూసి షాకయ్యారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శిని వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు.పాలకోడేరు మంగయ్య చెరువు సమీపంలో చిన్న స్థలంలో ఈ భవనం కడుతుండటం చర్చనీయాంశమైంది. రోడ్డు పక్కన స్థలం ఉండటంతో చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలోనే రఘురామ కంటపడింది. స్థానికుల అనుమతులు తీసుకోలేదని చెప్పడంతో డిప్యూటీ స్పీకర్ సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శిని పిలిచి.. ఆ భవనాన్ని అనుమతి లేకుండా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. ఆ భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈ భవనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంత తక్కువ స్థలంలో మూడు అంతస్తులు నిర్మించడం అంత సేఫ్ కాదంటున్నారు.హైదరాబాద్‌లో కూడా ఓ వ్యక్తి 8 గజాల్లో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించి అందరికి షాకిచ్చాడు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఒక వ్యక్తి తన స్థలాన్ని ప్లాట్లుగా అమ్మారు. అందులో 8.8 గజాల స్థలం మిగిలింది.. ఆ స్థలంలో రెండు అంతస్తుల ఇల్లు కట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇది ఒక ప్రహారీలా కనిపిస్తున్నా, రెండంతస్తుల ఇల్లు. ఆ స్థలం ముందు భాగంలో 6 అడుగులు, వెనుకకు వెళ్లేసరికి 2 అడుగులు వెడల్పు ఉంది. పొడవు మాత్రం 20 అడుగులు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో చిన్న ఆఫీసును, పైన బాత్‌రూమ్ అటాచ్ చేసిన రూమ్‌ను అద్దెకు ఇచ్చాడు. ఇలా ప్రతి గజాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# వన్ ఇయర్ లో ఏం చేశారంటే...



హైదరాబాద్ పెన్ పవర్: ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ పనులు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో %చీళ్లాం% గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో %ఆ+% ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ.65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ.96,862 కోట్లతో %దిఖూ% రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో %మీఏణ% పార్కుల ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి.ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు సాధించారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు ఇచ్చింది.విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ.72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ.2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది.మిగిలిన పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు %జిఖ్రాజూ% గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంపు.. చేనేతలకు %+% ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.వీటితో పాటు టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు విడాది కాలంలో రూ.7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో %జుూ%తో ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్లు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుందగా.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్లు ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఇంగ్లండ్ సిరీస్‌కు రిషబ్ పంత్ సిద్ధం.. టెస్టు జెర్సీలో మెరిసిన డైనమిక్ బ్యాటర్

- ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు రిషబ్ పంత్ ఎంపిక
- సంప్రదాయ తెల్ల జెర్సీలో ఫొటోలకు ఫోజులిచ్చిన పంత్
- కొంతకాలం తర్వాత జాతీయ జట్టులోకి పునరాగమనం
- పంత్ రాకతో భారత మిడిల్ ఆర్డర్‌కు బలం
- ఐపీఎల్ ముగియడంతో అంతర్జాతీయ క్రికెట్‌పై దృష్టి సారించిన ఆటగాళ్లు
- పంత్ ఆటతీరు సిరీస్‌లో కీలకం కానుందని అభిమానుల ఆశ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు డైనమిక్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరగనున్న ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్‌కు అతను సన్నద్ధమవుతున్నాడు. కొంతకాలం విరామం తర్వాత జాతీయ జట్టులోకి తిరిగివచ్చిన పంత్, భారత టెస్టు జట్టు సంప్రదాయ తెల్ల జెర్సీలో కనిపించి, రాబోయే క్రికెట్ సవాలుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఉత్సా హంగా ఎదురుచూస్తున్నా నని సంకేతాలిచ్చాడు .ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ కోసం టీమిండియా సన్నాహాలకు సంబంధించిన చిత్రాలు, రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో పంత్ పునరాగమనంపై చర్చ మరింత తీవ్రమైంది. తాజాగా బయటకొచ్చిన ఫొటోల్లో పంత్ సహా జట్టు సభ్యులందరూ టెస్టు క్రికెట్ సంప్రదాయాన్ని ప్రతిబింబించే వైట్స్ ధరించి కనిపించారు. ముఖ్యంగా పంత్ జట్టులోకి తిరిగి రావడాన్ని అభిమానులు ఎంతగానో ప్రశంసిస్తున్నారు. భారత మిడిల్ ఆర్డర్‌లో దూకుడు కీలక అనుభవం తీసుకొచ్చే ఆటగాడిగా పంత్‌ను పరిగణిస్తున్నారు. ఇటీవల ముగిసిన

ఐపీఎల్‌లో పాల్గొన్న పలువురు అగ్రశ్రేణి ఆటగాళ్లు తిరిగి జాతీయ జట్టు విధుల్లో చేరడంతో, ఇంగ్లండ్‌తో జరగబోయే ఈ టెస్టు సిరీస్‌పై అందరి దృష్టి నెలకొంది. ఐపీఎల్ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు ఆటగాళ్లు సజావుగా మార డాన్ని ఇది సూచిస్తోంది. జట్టు సభ్యులందరూ ఒక్క చోట చేరిన తరుణంలో రిషబ్ పంత్ ప్రదర్శన కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అతని విధ్వంసకర బ్యాటింగ్, చురుకైన వికెట్ కీపింగ్ సిరీస్‌లో నిర్ణయాత్మక ప్రభావం చూపుతాయని ఆశిస్తున్నారు. ఇంగ్లండ్‌తో జరగను న్న ఈ పోరు ఉత్కంఠభరితంగా సాగుతుందని అందరూ భావిస్తున్నారు.

# ఏదైనా ప్రత్యేకంగా చేయడానికి ఇదే సరైన సమయం: గౌతమ్ గంభీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్ఇండియా , ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లి రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్లతో సీనియర్లు లేకుండానే గిల్ సేన ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఏదైనా ప్రత్యేకంగా చేసి తమను తాము నిరూపించుకోవడానికి యువ ఆటగాళ్లకు ఇదే సరైన సమయం అని టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. 'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చు. మొదటిది.. మనం ముగ్గురు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవిచంద్రన్ అశ్విన్) లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండో కోణం.. దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మన చేతుల్లో అద్భుతమైన అవకాశం ఉంది. ఈ బృందంలో.. ఆకాంక్ష, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను భావిస్తున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతినీ మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. దాన్ని ఈరోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు' అని గంభీర్ భారత జట్టుతో అన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇంగ్లండ్ టూర్‌కు ముందు ఐపీఎల్ (%ఖ్రూా%) మధ్యలో టెస్ట్ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్లను కొద్ది రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు ప్రకటించారు. అంతకుముందు ఆస్ట్రేలియా టూర్ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

# శుభ్‌మన్ గిల్ బ్యాట్‌పై 'ప్రిన్స్'..

**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం శుభ్‌మన్ గిల్ భారత టెస్టు జట్టు సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. జూన్ 20 నుంచి ఇంగ్లండ్, టీమ్ఇండియా మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నిర్వహించిన పోటోషూట్ చిత్రాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ చిత్రాల్లో గిల్ బ్యాట్‌పై ఎంఆర్ఎఫ్ లోగోతో పాటు అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'ప్రిన్స్' అనే ట్యాగ్ కనిపించింది.

అయితే దీనిపై సోషల్ మీడియాలో పలు విమర్శలు వస్తున్నాయి. విరాట్ కోహ్లీని అభిమానులు 'కింగ్' అని, సచిన్ తెందూల్కర్‌ను 'గాడ్' అని పిలుస్తుంటారు. కానీ వారు ఎప్పుడూ తమ బ్యాట్‌లపై ఫ్యాన్స్ ఇచ్చి ట్యాగ్‌లను ఉపయోగించలేదు. గిల్ మాత్రం 'ప్రిన్స్' అని తన బ్యాట్ మీద రాసుకున్నాడంటూ గిల్‌ను తప్పుబడుతూ కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. 'శుభ్‌మన్ గిల్‌కు స్వీయ వ్యామోహం ఎక్కువగా ఉంది. అతడి అయిదేళ్ల కెరీర్‌లో విదేశాల్లో ఒక్క సెంచరీ కూడా లేదు. టెస్ట్ యావరేజ్ 35 కన్నా తక్కువగా ఉంది. సెనా (%ాజుచీూ%)పై కూడా మంచి రికార్డు లేదు.' "సచిన్ తెందూల్కర్ తన బ్యాట్ మీద ఎప్పుడూ 'గాడ్' అని రాసుకోలేదు. అలాగే విరాట్ కోహ్లీ కూడా 'కింగ్' అనే ట్యాగ్ ఉన్న బ్యాట్‌తో ఆడలేదు. బాగా ఆడితే దిగ్గజాల నుంచే ట్యాగ్స్ వస్తాయి. కానీ సోషల్ మీడియా నుంచి కాదు" అని పలువురు క్రికెట్ అభిమానులు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పోస్టులు పెట్టారు.





# ఫ్యామిలీ బ్యూటీ హార్ట్ బీట్ పెంచుతోందే!



యషికా ఆనంద్ ట్రెడిషనల్ లుక్‌లో అబ్బురపరిచింది





చిత్రాంగద సింగ్ యొక్క అద్భుతమైన Instagram ఫోటోలు ఉత్సాహాన్ని రేకెత్తించాయి!

నేచురల్ బ్యూటీలను తెలుగు ఆడియన్స్ ఏ రేంజ్ లో ఆరాదిస్తున్నారో చెప్పాల్సిన పనిలేదు. అందులో నూ సౌత్ లో తమిళ్, కర్నాటక, కేరళ నుంచి ఏ భామ లాంచ్ అయినా వాళ్లను ఆదరించడంలో ఎంతో చొరవ చూపిస్తున్నారు. ఒకప్పుడు ముంబై బ్యూటీలపై చూపించే అభిమానమంతా ఒక్కసారిగా సౌత్ భామ లపై మళ్లడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో సౌత్ భామల పోటీని ఉత్తరాది భామలు తట్టుకోలేకపోతున్నారు.ఓటీటీ సిరిస్ లనుంచి లాంచ్ అయ్యే సౌత్ భామలకు అంతే ఆదరణ దక్కుతుంది. తాజాగా 'టూరిస్ట్ ఫ్యామిలీ' లో నటించిన యోగలక్ష్మి అంతే ప్రేమను పొందుతుంది. ఓటీటీలో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ అయింది. ఈ సినిమాలో యోగక్ష్మి పాత్ర చిన్నదే అయినా కనిపించినంత సేపు అందంతో ఆకట్టుకుంది. నేచురల్ అందంతా అలరించింది. మంచి పెర్ఫార్మర్ అనిపించింది.అమ్మడి నటనకు కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. దీంతో ఎవరీ బ్యూటీ అంటూ ఇంటర్నెట్ సెర్చ్ చే యడం మొదలు పెట్టారు. పెద్దగా సమాచారం దొరకలేదు గానీ ఈసినిమా కంటే ముందే 'హార్ట్ బీట్', 'సింగప్పే' అనే వెబ్ సిరీస్ ల్లో నటించింది. ఈ రెండు సిరీస్ లు పెద్దగా ఆడలేదు. ఈ మధ్యనే యూట్యూబ్ లో రిలీజ్ అయిన 'మ్యాచ్ ఫిక్సింగ్' అనే షార్ట్ పిల్మ్ లో నటించింది.అంతకు మించి ఈ బ్యూటీకి సంబంధించిన సమాచారం లేదు. కానీ నటిగా మంచి ఫ్యూచర్ కనిపిస్తుంది. అమ్మడి ట్యాలెంట్ ను గుర్తించి చాలామంది అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఇన్ స్టాలో మాత్రం కొన్ని ఫోటోలు..వీడియోలు వైరల్ అవుతున్నాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com